


# విజయభాను

40 Years of Excellence — విజయభాను వార్షికోత్సవ శుభాకాంక్షలు

విశాఖపట్నం, మంగళవారం 29-08-2017 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 40 సంచిక : 347 పేజీలు : 8 వెల : 1 రూపాయి



# నంద్యాల టీడీపీదే...

- ప్రతిష్టాత్మక పోరులో టీడీపీ విజయభేరి
- 27,466 ఓట్ల భారీ మెజార్టీతో విజయం
- ఓటర్ల బ్రహ్మారథానికి తీర్పు నంద్యాల ఫలితం
- చతికిలబడ్డ వైకాపా

నంద్యాల : తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ఉత్కంఠ రేపిన నంద్యాల ఉప ఎన్నిక ఫలితాలు వెల్లడయ్యాయి. ఈ ఎన్నికలో ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టారు. తెదేపా అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపించారు. 27,466 ఓట్ల ఆధిక్యంతో ఆయ్న ఘన విజయం సాధించారు. మొత్తం ఓట్లలో తెదేపాకు 56 శాతం ఓట్లు రాగా.. వైకాపాకు 40 శాతం ఓట్లు వచ్చాయి. దాదాపు ప్రతి రౌండ్‌లో తెదేపా అభ్యర్థికి ఓటర్లు బ్రహ్మరథం పట్టారు. సమీప ప్రత్యర్థి, వైకాపా అభ్యర్థి శిల్పామోహన్ రెడ్డి ఏ దశలోనూ ఆధిక్యాన్ని కనబరచలేక పోయారు. ఇక కాంగ్రెస్ సుమారు వెయ్యి ఓట్లకే పరిమితమైంది. మొత్తం 19 రౌండ్లలో ఓట్ల లెక్కింపు కొనసాగింది. తెదేపా అభ్యర్థికి 97,076 ఓట్లు రాగా.. వైకాపా అభ్యర్థికి 69,610 ఓట్లు వచ్చాయి.

నంద్యాల ఉప ఎన్నికను అటు అధికార తెదేపా, ఇటు విపక్ష వైకాపా ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో.. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారు ఈ ఎన్నిక ఫలితంపై ఎంతో ఆసక్తి కనబరిచారు. 2019 సార్వత్రిక ఎన్నికలకు ఈ ఫలితాలు మార్గనిర్దేశం చేస్తాయని, ప్రభుత్వ తరువాయి 2లో

## ఎంజిఎన్‌ఆర్‌ఇజియస్ సంక్షేమ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్



విశాఖపట్నం: జిల్లాలో అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలు, ఎంజిఎన్‌ఆర్‌ఇజియస్ సంక్షేమ పనులను వేగవంతంగా పూర్తి చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ మండల అభివృద్ధి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎస్‌సి., ఎస్‌టి., బిసి., తరువాయి 2లో

## జివిఎంసి గ్రీవెన్సుకు 72 ఫిర్యాదులు



విశాఖపట్నం: జివిఎంసి ప్రధాన కార్యాలయంతో పాటు అన్ని జోనల్ కార్యాలయాలలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్సుడేలో మొత్తం 72 ఫిర్యాదులు అందాయి. అదనపు కమిషనర్ జివియస్ మూర్తి ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తూ వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అందిన మొత్తం 72 పిర్యాదులలో ప్రధాన కార్యాలయానికి సంబంధించి 25 ఫిర్యాదులు అందాయి. ఒకటవజోన్‌కు సంబంధించి 9, నాలుగవజోన్‌కు సంబంధించి 3, ఐదవ జోన్‌కు సంబంధించి 30, ఆరవజోన్‌కు సంబంధించి 5 ఫిర్యాదులు అందాయి. వీటిలో టౌన్‌ప్లానింగ్


## జోన్-2 అధికారులు, సిబ్బందికి కళా ఆసుపత్రిలో వైద్యశిబిరం

- ఉచిత వైద్య పరీక్షలు, మందుల పంపిణీ
- జోన్ల వారీగా జివియంసి అధికారులు, సిబ్బందికి వైద్య శిబిరాలు
- జివిఎంసి కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం: జివియంసి జోన్-2 అధికారులు, సిబ్బందికి కళా ఆసుపత్రిలో ఉచిత వైద్య పరీక్షలు, మందులు పంపిణీ నిర్వహించడం పట్ల కమిషనర్ హరినారాయణన్ హర్షం ప్రకటించారు. కళా ఆసుపత్రి ఆవరణలో ఛైర్మన్ డా.పి.వి.రమణమూర్తి, వారి వైద్య బృందం ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరంలో జోనల్ కమిషనర్ నల్లనయ్య, సిబ్బంది, పాల్గొన్నారు. త్వరలో మిగిలిన జోనల్ అధికారులు, సిబ్బంది కూడా ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కళా ఆసుపత్రి ఛైర్మన్ డా.పి.వి.రమణమూర్తి మాట్లాడుతూ ప్రతి నెల పేదల కోసం ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అవసరమైన చోట ఉచిత వైద్యశిబిరాలు, మందుల పంపిణీ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. జివియంసి ఉద్యోగుల కోసం అవసరమైన తరువాయి 2లో

## డేరా బాబాకు పదేళ్ల జైలు



### సీబీఐ న్యాయస్థానం తీర్పు

రోహ్‌తక్: అత్యాచారం కేసులో దోషిగా తేలిన డేరా సచ్చా సౌధా అధినేత గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్‌కు శిక్ష ఖరారైంది. ఈ కేసులో అతడికి పదేళ్ల జైలుశిక్ష విధిస్తూ.. సీబీఐ న్యాయస్థానం తీర్పు వెలువరించింది. గుర్మీత్‌ను దోషిగా తేల్చుతూ తీర్పు చెప్పిన అనంతరం చోటుచేసుకున్న హింసాత్మక ఘటనల దృష్ట్యా రోహ్‌తక్ జైలులోనే ఓ ప్రత్యేక గదిలో న్యాయ విచారణ చేపట్టిన సీబీఐ ప్రత్యేక న్యాయమూర్తి జస్టిస్ జగ్దీప్ సింగ్ ఈ మేరకు శిక్షను ఖరారు చేశారు. ఇద్దరు మహిళలపై తరువాయి 2లో

## కొత్త సీజేఐగా దీపక్ మిశ్రా ప్రమాణస్వీకారం



న్యూఢిల్లీ: భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా జస్టిస్ దీపక్ మిశ్రా సోమవారంనాడు ప్రమాణస్వీకారం చేశారు. నిన్నమొన్నటి వరకూ సీజేఐగా ఉన్న జస్టిస్ జేఎస్ ఖెహర్ స్థానంలో ఆయన కొత్త సీజేఐగా బాధ్యతలు తరువాయి 2లో

## బెదిరింపులకు పాల్పడ్డారు

### తెదేపా రూ.200కోట్లు ఖర్చుచేసింది

### ప్రతిపక్షనేత, వైకాపా అధ్యక్షుడు జగన్



హైదరాబాద్: నంద్యాల ఉపఎన్నిక సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడిందని వైకాపా అధినేత జగన్ ఆరోపించారు. నంద్యాల ఉపఎన్నిక ఫలితంపై ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఎన్నిక కోసం తెదేపా కనీసం రూ.200కోట్లు ఖర్చు చేసింది. తెదేపా నేతలు ఓటర్ల ఇంటికి వెళ్లి భయభ్రాంతులకు గురిచేశారు. ఇంటింటికీ వెళ్లి తమ పార్టీకి ఓటేయకపోతే ఫించన్ ఇవ్వమని బెదిరించారు. ఏకంగా వైకాపా అభ్యర్థిపైనే దాడికి యత్నించారు. పోలీసులను తరువాయి 2లో




## టేకిట్-ఈజీ



మీకేం ఖంగారు లేదుసార్. నంద్యాల తేలిపోయింది కదా కాకినాడ కూడా టీడీపీ ఖాతాలోకే!!

## పుట్టిన రోజున సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో అభినందనీయం

- తోటి వారికి సహాయం చేసిన నాడే జీవితానికి సార్థకత
- బొగ్గు శ్రీను సేవలు నిరుపమానం
- జీవితంలో మరిన్ని శిఖరాలను అధిరోహించాలి
- విశాఖ నగర జాయింట్ కమిషనర్ నాగేంద్ర కుమార్



కంచరపాలెం : పుట్టిన రోజు నాడు ఆటపాటలే కాకుండా పరులకు సేవాతత్పరతతో సహాయం చేసిన నాడే పుట్టిన రోజుకు అర్థం, పరమార్థం ఉంటుందని, ఈ కోవకు చెందిన యువకుడు, సంఘసేవకుడు బొగ్గు శ్రీను జన్మ దినోత్సవానికి హాజరై, మెగా రక్తదాన శిబిరాన్ని విశాఖ నగర జాయింట్ కమిషనర్ నాగేంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తరువాయి 7లో

# దీపావళి లైసెన్స్‌లు మంజూరుచేయాలని ధర్నా

యానాం : దీపావళి సామగ్రి అమ్మకం కొరకు లైసెన్స్‌లు మంజూరుచేయాలని చీకట్ల రామకృష్ణ ఆధ్వర్యంలో పలువురు పరిపాలనాధికారి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సోమవారం ఉదయం పరిపాలనాధికారి కార్యాలయం వద్ద ఈ సమస్యపై పరిపాలనాధికారి దువులూరి సుబ్రమణ్యేశ్వరరావును కలిసి యానాంలో పర్మినెంట్ లైసెన్స్‌లు మంజూరి కొందరికి జారీచేసిన లైసెన్స్‌లను రద్దుచేసి తిరిగి మంజూరుచేయాలని కోరగా పర్మినెంట్ లైసెన్స్‌కు దరఖాస్తుచేసుకుంటే నేరుగా ప్రభుత్వమే మంజూరుచేస్తుందని దీపావళి లైసెన్స్‌లకు ఎటువంటి నోటిఫికేషన్ జారీచేయలేదని దీనిపై పుదుచ్చేరి కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞాప్తి చేసినప్పటికీ వారు వినకపోవడంతో వారితో మాట్లాడటానికి పరిపాలనాధికారి నిరాకరించారు దీంతో నిరసనకారులు పరిపాలనాధికారి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. దీపావళి లైసెన్స్‌లు మంజూరు వ్యవహారంపై పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఫిర్యాదుచేశారు. దీంతో వర్తక సంఘం అధ్యక్షులు నల్లా వెంకన్నబాబు, న్యాయవాది కనకాల రాందాసులు పరిపాలనాధికారితో ఈ వ్యవహారంపై చర్చించారు. ఆందోళన విరమించాలని పోలీసు అధికారులు మాట్లాడినప్పటికీ విరమించకపోవడంతో నిరసనకారులతో పరిపాలనాధికారి కార్యాలయంలో చర్చించారు. ఈ వ్యవహారంపై మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎం. సత్యభాస్కర్ చర్చలు జరిపారు.

# నియోజకవర్గంలో నంద్యాల గెలుపుపై టీడీపీ ర్యాలీ



పిఠాపురం : నంద్యాలలో జరిగిన ఉప ఎన్నికల్లో టీడీపీ విజయం పతాకం ఎగురవేసిందని శాసన సభ్యుడు ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ అన్నారు. ఈ సంధర్భంగా టీడీపీ కార్యకర్తల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి ఉప్పాడ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాణాసంచా కాల్చి, పట్టణ ప్రజలకు స్వీట్లు పంచి ఆనందం వ్యక్తం చేశారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ర్యాలీని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షుడు రెడ్డెం భాస్కరరావు, పాదగయ ఆలయ ఛైర్మన్ కొండేపూడి ప్రకాష్, గుడా డైరెక్టర్ పిల్లి రవి, కౌన్సిలర్లు, వార్డు మెంబర్లు, రావుల మాధవరావు, జ్యోతుల సతీష్, అధిక సంఖ్యలో కార్యకర్తలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

# నంద్యాలలో తెదేపా గెలుపుతో వైకాపా భేజారు

**-అర్భన్ జిల్లా తెదేపా మహిళా ఉపాధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మియాదవ్**



గాజువాక: నంద్యాల ఎన్నికల్లో తెదేపా ఘనవిజయం సాధించడంతో వైకాపా భేజారయ్యిందని, రానున్న కాలంలో వైకాపా గల్లంతవడం ఖాయమని అర్భన్ జిల్లా తెదేపా మహిళా ఉపాధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మియాదవ్ తెలిపారు. సోమవారం ఆమె విలేఖర్లతో మాట్లాడుతూ రాష్ట్ర తెదేపా పాలనకు నంద్యాల ప్రజలు పట్టకట్టడం పట్ల ఆనందంగా వుందని అన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు చేసిన అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలనను నంద్యాల ప్రజలు ఓటుతో సమ్మతిని తెలియజేసారు. చంద్రబాబు నాయుడుపై వైకాపా నేత జగన్ చేసిన వ్యాఖ్యలకు నంద్యాల ప్రజలే వైకాపాకు తగిన బుద్ధి చెప్పారన్నారు. నగరి ఎమ్మెల్యే రోజారెడ్డితో చంద్రబాబుతో యుద్ధం చేయించారని, అయితే ఈ యుద్ధంలో చంద్రబాబు నాయకత్వానికే పట్టం కట్టారని అన్నారు. తమ నాయకుడు గాజువాక ఎమ్మెల్యే పల్లాశ్రీనివాస్‌రావు నంద్యాలలో పలు వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారని, ప్రచారానికి తగ్గ ఫలితం దక్కిందని ఆనందం వ్యక్తం చేసారు. కాకినాడలో కూడా తమ పార్టీ అభ్యర్ధులే విజయ బావుటా ఎగురవేయడం ఖాయమని అన్నారు.

## ఎంజిఎన్‌ఆర్ఇజియస్ సంక్షేమ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

మైనారిటీ శాఖలకు సంబంధించిన సంక్షేమ పథకాల అమలు తీరుపై సమీక్షించారు. ఈ సంక్షేమ పథకాలకు సంబంధించి జిల్లాకు 18494 లబ్ధిదారుల లక్ష్యం కాగా 9884 మంది లబ్ధిదారులకు బ్యాంకు రుణాలను మంజూరు చేయాలని, ఎక్కడా ఎటువంటి అవకతకవలకు తావు లేకుండా పారదర్శకంగా పని చేయాలన్నారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి రికార్డులను, వర్క్ ఫైల్స్‌ను, రిజిస్టర్లను తప్పని సరిగా నిర్వహించాలన్నారు. పూర్తి డేటాను పొందుపర్చి సంబంధిత నివేదికలను ఎప్పటికప్పుడు తమకు పంపించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డ్వామా పీడీ కల్యాణ్ చక్రవర్తి, ఎస్‌సి., కార్పొరేషన్ ఈడీ మహాలక్ష్మి, జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి ప్రభాకర్, ఎల్‌డిఎం శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## జివిఎంసి గ్రీవెన్సుకు 72 ఫిర్యాదులు

విభాగంకు సంబంధించి 30, ప్రజారోగ్యవిభాగానికి సంబంధించి 4, ప్రధానఇంజనీరు విభాగానికి సంబంధించి 22, అదనపు కమిషనర్ (జనరల్) / సిసెక్షన్ విభాగంకు సంబంధించి ఒకటి, డిప్యూటి కమిషనర్ రెవిన్యూ విభాగంకు 12, ఇతరులకు సంబంధించి 3 పిర్యాదులు అందాయి.

## ఘనంగా శ్రీ లక్ష్మీగణపతి యాగం



రావులపాలెం : రావులపాలెం ముసలి రామాలయ ప్రాంగణంలో శ్రీ సీతారామచంద్ర స్వామి, శ్రీ షిరిఈ సాయిబాబా వార్ల ఆలయం నందలి శ్రీ గణపతి ఆలయంలో వైభవంగా శ్రీలక్ష్మి గణపతియాగం నిర్వహించారు. సోమవారం శ్రీ ముసలి రామాలయం ప్రాగణంలోని గణపతి ఆలయంలో శ్రీ లక్ష్మిగణపతి యాగం బ్రహ్మశ్రీ పీసపాటి లక్ష్మీగణపతి శాస్త్రి గారి బ్రహ్మత్వంలో తేతలినారాయణరెడ్డి,శ్రీమతి నాగలక్ష్మి దంపతులచే లోక కళ్యాణార్థం , సకల జనావళి కార్యశద్ధిని ఆకాంక్షిస్తూ అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ చైర్మన్ పోతంశెట్టి కనికిరెడ్డి, చిన కెవి, మల్లిడి కోటేశ్వరరెడ్డి పర్యవేక్షించగా తేతలి రాజాజి, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా ట్రీగార్డ్ ప్లాంటేషన్ పనులు

యలమంచిలి రూరల్ : పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో సుమారు రూ.20లక్షలతో చేపడుతున్న ట్రీగార్డు ప్లాంటేషన్ పనులు జోరుగా సాగుతున్నాయి. ఈ పనులు జరుగుతుండగా వర్షపు నీరు రోడ్డుపై నిలిచిపోతుండటంతో స్టేషన్ రోడ్డులో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. దీంతో వాహనచోదకులు ఇబ్బందులు గురవుతున్నారు. ఈ నిర్మాణ పనులు పూర్తయితే రహదారి ఆధునికీకరణకు నోచుకుంటుంది. గతంలో ఈ రోడ్డుపై ప్రయాణమంటే నరకయాతనగా ఉండేది. చిన్నపాటి వర్షం కురిసినా బురదమయమద్యేది. దీనికి తోడు రోడ్డు మధ్యలో పెద్ద పెద్దగోతులు పడి దారుణంగా తయారవ్వడంతో వాహనదారులు పరిస్థితి ఇబ్బందికరంగా ఉండేది. ఎట్టకేలకు మున్సిపల్ పాలకులు స్పందించడంతో రోడ్డు ఆధునీకరణకు మోక్షం లభించిది. రైల్వేస్టేషన్ నుంచి ఆర్టీసి బస్టాండ్ వరకూ ఈ రోడ్డు మధ్యలో ట్రీగార్డ్ ప్లాంటేషన్ పనులు చేపడుతున్నారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయిన వెంటనే సెంటర్ లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు గతంలో కమిషనర్ సత్యనారాయణ తెలిపారు.

## నంద్యాల ఫలితం చంద్రబాబు పాలనకు నిదర్శనం





భీమునిపట్నం : భీమునిపట్నంలో నంద్యాల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయం తెలుగుదేశం పార్టీకి బంగారు భవితని, చంద్రబాబునాయుడు మూడేళ్లపాలనలో చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకలే ఈ విజయానికి కారణమని భీమిలి జోన్ టిడిపి అధ్యక్షుల గంటా నూకరాజు అన్నారు. పార్టీ శ్రేణులు పార్టీ కార్యాలయంలో సంబరాలు చేసుకొని బండ్లమీద ర్యాలీగా బయలుదేరి స్థానిక చిన్నబజార్‌లో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.





15వ వార్డు తెలుగుదేశం అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో నంద్యాలలో టిడిపి అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి అత్మధిక మెజార్టీతో జయకేతనం ఎగురవేయడంతో టిడిపి అభ్యర్ధులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా దొండపర్తినుండి బైక్ ర్యాలీ నిర్వహించి శ్రీనగర్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి ఉత్సవాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సత్యనారాయణరెడ్డి, శివప్రసాద్, గంట్యాడ శంకరరావు, కోటేశ్వరరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, బాబి, శంకరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## డేరా బాబాకు పదేళ్ల జైలు

గుర్మీత్ అత్యాచారానికి పాల్పడినట్లు 2002లో కేసు నమోదైంది. పదిహేనేళ్ల నాటి ఈ కేసులో ఆగస్టు 25న పంచకులలోని సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం గుర్మీత్‌ను దోషిగా తేల్చిన విషయం తెలిసిందే. దీంతో గుర్మీత్‌ను అరెస్టు చేసి రోహ్‌తక్ జైలుకు తరలించారు. గుర్మీత్‌ను దోషిగా తేల్చడంతో పంచకుల సహా పంజాబ్, హరియాణాలోని పలు ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. గుర్మీత్ అనుచరులు విధ్వంసం సృష్టించారు. వందల సంఖ్యలో కార్లకు నిప్పంటించారు. ఈ ఘటనలో 38 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా శిక్షను ఖరారు చేసేందుకు రోహ్‌తక్ జైలులోనే న్యాయమూర్తి విచారణ చేపట్టారు. ఇరు పక్షాల వాదనలు విన్న అనంతరం జస్టిస్ జగ్దీప్ సింగ్ శిక్షను చదివి వినిపించారు.

ఆయనో సామాజిక కార్యకర్త

గుర్మీత్‌కు శిక్ష ఖరారు చేసేందుకు మధ్యాహ్నం 2.30 గంటలకు విచారణ చేపట్టిన జస్టిస్ జగ్దీప్ సింగ్.. ఇరు పక్షాలు తమ వాదనలు వినిపించేందుకు పది నిమిషాల సమయమిచ్చారు. ఈ సమయంలో గుర్మీత్ తరఫు న్యాయవాది మాట్లాడుతూ.. ఆయనో సామాజిక కార్యకర్త అని పేర్కొన్నారు. గుర్మీత్ ప్రజల కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఈ విషయాన్ని సానుకూలంగా తీసుకుని.. తక్కువ శిక్ష విధించాలని కోరారు. ఆ తర్వాత ప్రాసిక్యూషన్ కూడా తన వాదనలు వినిపించింది. ఇలాంటి నేరాల విషయంలో ఎలాంటి వెనుకంజ వేయొద్దని కోరింది. భవిష్యత్తులో ఇలాంటి నేరాలు చేయకుండా ఉండాలంటే కఠిన శిక్ష విధించాలని ప్రాసిక్యూషన్ వాదించింది.

నాపై దయచూపండి: గుర్మీత్

తీర్పుపై విచారణ జరుగుతున్న సమయంలో గుర్మీత్ భావోద్వేగానికి గురైనట్లు తెలుస్తోంది. చేతులు కట్టుకుని నిల్చున్న గుర్మీత్ తనపై దయచూపండి అంటూ కన్నీరు పెట్టుకున్నాడు. తనను క్షమించాలని న్యాయస్థానాన్ని కోరాడు.

## నంద్యాల టీడీపీదే....

పనితీరుకు రెఫరెండమని భావించడంతో ఇరు పార్టీల నేతలు జోరుగా ప్రచారం కొనసాగించారు. చివరి క్షణం వరకూ ఓటర్ల మద్దతు సంపాదించేందుకు ప్రయత్నించారు. ప్రతిపక్ష నేత జగన్ 13 రోజులపాటు నియోజకవర్గంలో ఉండి ప్రచారం నిర్వహించగా.. సీఎం చంద్రబాబు ఎన్నికల సమయంలో రెండు రోజులు, నోటిఫికేషన్‌కు ముందు రెండు పర్యాయాలు నంద్యాలలో పర్యటించారు. చివరికి పోటీ.. అభ్యర్థుల మధ్య కాకుండా పార్టీ అధినేతల మధ్య అన్నట్లుగా సాగింది.

**తెదేపా సంబరాలు..**

నంద్యాలలో విజయంతో తెదేపా శ్రేణులు సంబరాల్లో మునిగితేలాయి. ప్రజలు అభివృద్ధికి ఓటు వేశారని నేతలు సంతోషం వ్యక్తం చేశారు. ఇకనైనా విపక్ష నేత జగన్ తన తీరును మార్చుకోవాలని సూచించారు. నియోజకవర్గంలోని దాదాపు అన్ని ప్రాంతాల్లో మంచి మెజార్టీ లభించడంతో.. తమ కృషికి ఫలితం లభించిందని ప్రచారం నిర్వహించిన నేతలు చెబుతున్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి నంద్యాల ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో తమ పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి అపూర్వ విజయం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజలు తెదేపాను ఆదరించారని.. ఈ విజయం అభివృద్ధికి నిదర్శనమని వ్యాఖ్యానించారు.

నంద్యాలలో జగన్ 15రోజుల పాటు బస చేసి ప్రలోభాలకు పాల్పడినా, ప్రజలు తిరస్కరించారు. ముఖ్యమంత్రిని నడిరోడ్డుపై కాల్చేయాలి, ఉరితీయాలి అని జగన్ చేసి వ్యాఖ్యలు ప్రజల్లో ఆందోళన కలిగించాయి. నంద్యాల ఫలితం రాబోయే ఎన్నికలకు నిదర్శనం. దీన్ని దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి పనులు వేగవంతం చేస్తాం. సంక్షేమానికి పెద్దపీట వేస్తాం. అవినీతిని నిర్మూలించి.. ప్రజలు మెచ్చుకునే పాలన అందించి.. తెదేపా శాశ్వతంగా అధికారంలో ఉండేలా చేస్తాం అని చంద్రబాబు అన్నారు.

**ఆ నమ్మకంతోనే గెలిపించారు!**

**భూమా అఖిలప్రియ**

భూమా కుటుంబం, తెదేపా ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతోనే నంద్యాల ప్రజలు తమకు పట్టం కట్టారని మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. తన సోదరుడు గెలుపుపై ఆమె తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ.. తెదేపాకు డిపాజిట్ కూడా దక్కదంటూ వ్యాఖ్యలు చేసిన వారికి ఈ ఫలితం చెంపపెట్టు లాంటిది. మాపై నమ్మకంతో ఓట్లేసిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నంద్యాలను అభివృద్ధి చేస్తాం. మంత్రిగా బాధ్యతలు పెరగడంతో రాయలసీమ అభివృద్ధికి కృషి చేసి నా తండ్రి ఆశయాలను నెరవేరుస్తా అని అన్నారు.

**చంద్రబాబు మూడేళ్ల పాలనకు నిదర్శనం**

**మంత్రి సోమిరెడ్డి**

తెదేపా మూడేళ్ల పాలనకు నంద్యాల ఉపఎన్నిక ఫలితం నిదర్శనమని మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. చంద్రబాబు పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని మరోసారి స్పష్టమైందని విజయవాడలో పేర్కొన్నారు. విభజనతో నష్టపోయిన రాష్ట్రాన్ని గాడిన పెట్టేందుకు చంద్రబాబు పడుతున్న కష్టాన్ని నంద్యాల ప్రజలు గుర్తించారని అన్నారు. ఉపఎన్నికల ప్రచారంలో జగన్ వాడిన భాష ప్రజలకు ఆగ్రహం తెప్పించిందని.. అదే ఆగ్రహమే ఈ ఫలితాల్లో స్పష్టమవుతోందని అభిప్రాయపడ్డారు. వైకాపా సంస్కృతి ఎలాంటిదో రోజా లాంటి నేతలను చూస్తేనే తెలుస్తోందని ఎద్దేవా చేశారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జగన్.. రోజాతో అన్ని నియోజకవర్గాల్లో ప్రచారం చేయిస్తే తెదేపాదే విజయమని అన్నారు. నంద్యాల ఫలితంతో కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధం ఉండదని.. అక్కడా భారీ మెజారీతో గెలవబోతున్నామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు.

**వచ్చే ఎన్నికల్లోగా వైకాపా ఖాళీ అవుతుంది**

**మంత్రి అచ్చెన్నాయుడు**

మూడేళ్ల తెదేపా ప్రభుత్వ పాలన మీద నమ్మకంతోనే నంద్యాల ప్రజలు తమ పార్టీకి పట్టం కట్టారని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. విభజనతో రాష్ట్రం నష్టపోయినా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పాలన అందిస్తున్నారని విజయవాడలో అన్నారు.

ప్రజలకు ధన్యవాదాలు

తెదేపాకు అఖండ విజయాన్ని అందించిన నంద్యాల ప్రజలకు మంత్రి నారాయణ ధన్యవాదాలు తెలిపారు. తెదేపా ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలే ఈ విజయానికి కారణమన్నారు. ప్రతిపక్ష నేత ఇంటింటికీ తిరిగినా ప్రజలు తిరస్కరించారని.. జగన్ ఇప్పటికైనా తన ధోరణి మార్చుకుని హుందాగా వ్యవహరిస్తేనే ప్రజలు నమ్ముతారని సూచించారు. నేను మారను.. ఇలాగే ఉంటాను అని అంటే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లోనూ వైకాపా ఒక్క సీటు కూడా గెలవదని మంత్రి అన్నారు.

## బెదిరింపులకు పాల్పడ్డారు

అడ్డం పెట్టుకుని ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. అధికార పార్టీ నేతలు అంతగా బెదిరింపులకు పాల్పడినా ప్రజలు ధైర్యంగా తమ ఓటుహక్కును వినియోగించుకోవడం అభినందనీయం అని జగన్ అన్నారు.

## కొత్త సీజేఐగా దీపక్ మిశ్రా ప్రమాణస్వీకారం

చేపట్టారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో జస్టిస్ దీపక్ మిశ్రాతో భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ప్రమాణస్వీకారం చేయించారు. సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాది అయిన దీపక్ మిశ్రా 45వ సీజేఐగా 14 నెలల పాటు పదవిలో ఉంటారు. అక్టోబర్ 2018న పదవీ విరమణ చేస్తారు. 1977లో ఒడిశా హైకోర్టులో న్యాయవాదిగా కెరీర్ ప్రారంభించిన దీపక్ మిశ్రా 1977లో ఒడిశా హైకోర్టుకు అదనపు జడ్జిగా నియమితులయ్యారు. అనంతరం 1997లో మధ్యప్రదేశ్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. అదే ఏడాది చివర్లో శాశ్వత జడ్జి అయ్యారు. 2009లో పాట్నా హైకోర్టు చీఫ్ జస్టిస్ అయ్యారు. 2010లో ఢిల్లీ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా బాధ్యతలు చేపట్టారు. మిశ్రా తన సుదీర్ఘ కెరీర్‌లో పలు కీలక తీర్పులు ఇచ్చారు. కాగా, ట్రిపుల్ తలాఖ్, ప్రైవసీ హక్కు వంటి తీర్పుల ద్వారా న్యాయవ్యవస్థ కీలక నిర్ణయాలు తీసుకుంటున్న ప్రస్తుత తరుణంలో జస్టిస్ మిశ్రా సీజేఐగా బాధ్యతలు చేపట్టడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## జోన్-2 అధికారులు, సిబ్బందికి కళా ఆసుపత్రిలో వైద్యశిబిరం



అన్ని సందర్భాలలో కళా ఆసుపత్రి ద్వారా సేవలందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ అభినందించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ (జనరల్) జి.వి.వి.యస్ మూర్తి, సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## మీ కోసం ప్రజావాణి 208 దరఖాస్తులు



విశాఖపట్నం: కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన మీ కోసం (ప్రజావాణి) కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి ప్రజలు వచ్చి తమ వినతులను అధికారులకు సమర్పించారు. సోమవారం మీ కోసం కార్యక్రమానికి 208 దరఖాస్తులు వచ్చాయి. జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జాయింట్ కలెక్టర్ జి.సృజన, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు గోవిందరాజులు, సత్తిబాబులు మీ కోసం కార్యక్రమంలో పాల్గొని పలు ప్రాంతాల నుండి వచ్చిన వారి నుండి స్వయంగా వినతులను స్వీకరించారు. గృహాలు, రేషన్‌కార్డులు, భూమి వివాదాలు, పింఛన్ల మంజూరు మరియు ఇతర సమస్యలకు సంబంధించిన విజ్ఞాపనలను సమర్పించారు. మీ కోసం కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మీడియా సలహాదారులు డా.పరకాల ప్రభాకర్‌కు ఘన స్వాగతం



విశాఖపట్నం: విజయనగరం జిల్లా పర్యటన నిమిత్తం సోమవారం విశాఖకు వచ్చిన రాష్ట్ర ప్రభుత్వ మీడియా సలహాదారులు డా.పరకాల ప్రభాకర్‌కు విశాఖ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు వి.మణి రామ్, అదనపు పౌర సంబంధాల అధికారి కె.రామకృష్ణ విశాఖ విమానాశ్రయంలో పరకాల ప్రభాకర్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి సాదరంగా స్వాగతం పలికారు. విమానాశ్రయం నుండి బయలుదేరి ప్రభుత్వ అతిథి గృహానికి చేరుకున్న ఆయన కొంతసేపు విరామం తదుపరి విజయ నగరం బయలుదేరి వెళ్ళారు.

విజయనగరంలో మహా కవి గురజాడ అప్పారావు స్మారక మంది రంలో కన్యాశుల్కం 125 ఏళ్ల జాతీయోత్సవాల గౌరవ రజత ఫలక ప్రతిష్టాపన, జాతీయ ఉత్సవాల సావనీర్ ఆవిష్కరణ, పత్రికా గోష్టి కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొనేందుకు ఆయన బయలుదేరి వెళ్లారు.

సింహాద్రినాధుని సన్నిధిలో

# సెప్టెంబర్1 నుండి 5 వరకు పవిత్రోత్సవాలు



సింహాచలం : సింహాద్రిపై సెప్టెంబర్ 1 నుండి 5వరకు భాద్రపదమాసం సందర్భంగా పెరుమాళ్ పవిత్రోత్సవాలు ప్రారంభం కానున్నాయని ఆలయ ప్రధాన అర్చక స్వాములు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, గోపాలకృష్ణలు తెలిపారు . సెప్టెంబర్ 1నుండి 5వరకు వరుసగా ఐదు రోజులపాటు కన్నుల పండవగా ఉత్సవాలు సాగనున్నాయి. తెలిసో తెలియకో భక్తులు, సిబ్బంది ద్వారా ఆలయంలో జరిగే తప్పులను శుద్ధి చేసే పవిత్ర కార్యక్రమమే పవిత్రోత్సవం. ఆలయంలో 5 రోజుల పాటు నిర్వహించే పవిత్రోత్సవాలు సెప్టంబర్ 1వ తేదీన సాయంత్రం గం.7ల తరువాత మృత్యంగ్రహణము, అంకురారోపణ, హోమములు. 2వ తేదీన ఉదయం విశేష హోమాలు, పారాయణాలు, రాత్రి ఆది వాసములు, పారాయణాలు. 3వ తేదీన ఉదయం విశేషహోమాలు, పారాయణాలు, రాత్రి పవిత్ర సమర్పణ. 4వ తేదీన విశేషహోమాలు , పారాయణాలు, రాత్రి పూర్ణాహుతి, పవిత్రవిసర్జన, రథబలి. 5వ తేదీ ఉదయం స్నపనం. పవిత్రోత్సవాలు సంధర్భంగా సెప్టెంబర్ 1వ తేదినుండి 4వ తేదీవరకు రాత్రి గం. 7లనుండి స్వామివారి దర్శనములు లభించవు అని ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికారి ఏమివికే ఆచార్యులు తెలిపారు. అదేవిధంగా సెప్టెంబర్ 2వ తేదినుండి 4వ తెలివరకు సింహాద్రినాధుని ఆర్జిత సేవలైన సుప్రభాతసేవ, నిత్యకల్యాణం , ఉదయం ఆరాధన, రాత్రి ఆరాధన , లక్ష్మీనారాయణ వ్రతములు జరుపబడవు. అదేవిధంగా సెప్టెంబర్ 3వ తేదీన స్వామివారి స్వర్ణపుష్పార్చన కూడా జరుగదు. కనుక భక్తులు సెప్టెంబర్ 1వ తేదినుండి 4వ తేదీవరకు ఎటువంటి ఆర్జిత సేవలుండవని గమనించగలరని సహాయ కార్యనిర్వాహణాధికారి కోరారు. తొలిరోజు గంగధారనుండి పవిత్రజలంతో అప్పన్న ఆలయంలోని శుద్ధి మొదలౌతుందన్నారు. అనంతరం యాగశాలలో ఉదయం 7గంటలకు హోమాన్ని నిర్వహించి పవిత్ర ప్రతిష్ట చేస్తామని ప్రధాన అర్చక స్వాములు తెలిపారు. అనంతరం స్నపన తిరుమంజనం కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. రెండో రోజు పవిత్రాల ఊరేగింపు, మూలవరులకు, ఉత్సవరులకు పవిత్రాల సమర్పణ కార్యక్రమం జరుగుతుంది. చివరిరోజు పూర్ణాహుతి, హోమంతో ఈ ఉత్సవాలు సమాపమవుతాయని ఆయన తెలిపారు . పవిత్రోత్సవాలు సందర్భంగా స్వామివారికి భక్తులు కానుకలుగా సమర్పించిన బంగారు తులసి పత్రమాల స్వామివారికి, ఆండలమ్మవారికి బంగారు నగలును అలంకరించమని కార్యనిర్వాహణాధికారి కోడూరు రామ చంద్ర మోహన్ అర్చక స్వాములుకు సూచనలు ఇచ్చారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికై చర్యలు తీసుకోవాలి




అచ్యుతాపురం: ప్రజా సమస్యల పరిష్కారానికై చర్యలు తీసుకోవాలని సిపిఎమ్ డివిజన్ కమిటీ కన్వినర్ రొంగలి రాము డిమాండ్ చేసారు. సోమవారం స్థానిక తాహశీల్దార్ కార్యాలయం వద్ద సమస్యల పరిష్కారానికై సిపిఎమ్ దేశ వ్యాప్త పిలుపులో భాగంగా డివిజన్ కమిటీ ఆద్వర్యంలో నిరసన తెలియజేసారు. ఈ నిరసనలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రైతులు పండించే పంటలకు గిట్టు బాటు ధర కల్పించి రైతు రుణాలు మాఫీ చేయాలి, మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలని, ఉద్యోగం ఇచ్చేంత వరకూ నిరుద్యోగ భృతి కల్పించాలన్నారు. అలాగే కార్మికులకు కనీస వేతనాలు కార్మిక చట్టాలు అమలు చేయాలని మత్స్యకారులకు వేట నిషేద బకాయిలు చెల్లించాలన్నారు. అనంతరం తాహశీల్దార్‌కి వినతిపత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎమ్ జిల్లా కమిటీ మెంబర్ కొవిరి అప్పలరాజు, కర్రి అప్పారావు, మత్స్యకార సంఘ నాయకులు చోడిపల్లి అప్పారావు, కూండ్రపు సోమునాయుడు, ఎస్.శ్రీనివాసరావు, మైలపల్లి రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడుకి సన్మానం



ఉపాధ్యాయునికి సన్మానం చేసిన మళ్ళ కోటేశ్వరరావు, శంకరరావు

సబ్బవరం: మండలంలోని ఆరిపాక పంచాయితీలోని చిన యాతపాలెం గ్రామంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు ఇందుల వెంకటరావు 8 సంవత్సరాలు పనిచేసి బదిలీ మీద గొటువాడ పాఠశాలకు బదిలీ అయినారు. సోమవారం ఉపాధ్యాయుడుకి సన్మానం జరిగింది. ఈ సన్మాన సభకు మళ్ళ కోటేశ్వరరావు సభా అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా గౌరీ సంఘం అధ్యక్షులు శరగడం సత్యనారాయణ, విశాఖ డైరీ డైరక్టర్ శరగడం శంకరరావు మరియు గ్రామ కమిటీ, యూత్ కమిటీ ఆధ్వర్యంలో ప్రధాన ఉపాధ్యాయుడు ఇందుల వెంకటరావుకి ఘనంగా సన్మానం చేసి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా మళ్ళ కోటేశ్వరరావు మాట్లాడుతూ అంకితభావంతో పనిచేసి మా గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చారని ఇందుల వెంకటరావుకి అభినందనలు తెలిపారు. సమాజాన్ని తీర్చిదిద్దేది ఉపాధ్యాయులని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల ప్రతినిధి బి.వి.రమణ, నర్సింహ మూర్తి, కరుణాకర్ మాస్టారు, ఎంపీటీసీ ధనలక్ష్మి, గ్రామపెద్దలు, విద్యార్థులు, తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారు

పెందుర్తి టీడీపీ ఇన్‌ఛార్జి బండారు అప్పలనాయుడు



సబ్బవరం : నంద్యాలలో జరిగిన ఉప ఎన్నికలో నంద్యాల ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని పెందుర్తి ఇన్‌ఛార్జి బండారు అప్పలనాయుడు పేర్కొన్నారు. సోమవారం మండల టీడీపీ శ్రేణులు నంద్యాలలో టీడీపీ అభ్యర్థి గెలిచినందుకు సంబరాలు జరుపుకున్నారు. ఈ సంబరాలకు పెందుర్తి ఇన్‌ఛార్జి బండారు అప్పలనాయుడు ముఖ్య అతిధిగా పాల్గొని ముందుగా మూడు రోడ్డ కూడలిలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం టీడీపీ శ్రేణులు ఆనందోత్సవాలతో స్వీట్లు పంచి పెట్టుకుని ఒకరినొకరు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా బండారు అప్పలనాయుడు మాట్లాడుతూ నంద్యాల ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారన్నారు. వైసీపీ నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి కల్లబొల్లి మాటలకు జనం నమ్మలేదని, ఆయనకు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గండిదేముడు, మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు మిడతాడ మహాలక్ష్మినాయుడు, గవర అప్పారావు, శరగడం శంకరరావు, దొడ్డి ప్రకాష్, పిబివిఎస్ఎన్.బుచ్చిరాజు, మద్దు సూర్యనారాయణ, కోరాడ శ్రీను, పల్ల తాతారావు, కొత్తూరు గెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

మూడేళ్ళ తేదేపా పాలనకు

## నంద్యాల విజయం నిదర్శనం



గాజువాక: మూడేళ్ళ తేదేపా పాలనకు నంద్యాల విజయం నిదర్శనమని గాజువాక తెదేపా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేసారు. నంద్యాల ఉప ఎన్నిక విజయంతో గాజువాక నియోజకవర్గ తెదేపా శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. సోమవారరం పార్టీ కార్యాలయంలో బారీ కేక్‌ను కట్ చేసి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. బాణా సంచాకాల్చి, మిఠాయిలు పంచుకొని హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా గాజువాక తేదేపా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మట్లాడుతూ ముఖ్య మంత్రి నిరంతర కృషి, అభివృద్ధి, సంక్షేమం వలన నంద్యాల ప్రజలు తెదేపాకు పట్టం కట్టారన్నారు. వైకాపా అధినేత జగన్, వైకాపా మహిళా నేత రోజా వ్యాఖ్యలను నంద్యాల ప్రజలు తిరష్కరించారని, ఇప్పటికైన వైకాపా నేతలు తమస్థాయిని దిగజార్చుకోవద్దని అన్నారు. కాకినాడలో జరగనున్న కార్పోరేషన్ ఎన్నికల్లో తెదేపా ప్రభంజనాన్ని ఏ శక్తి ఆపలేదని జోష్యం చెప్పారు. ప్రసాంత్ కిషోర్ జిమ్మిక్కులు తెలుగు ఓటర్లును ప్రభావితం చేయలేకపోయాయన్న విషయాన్ని గమనించాలని అన్నారు. ఇప్పటికి, ఎప్పటికీ తెదేపా వెంటే రాష్ట్ర ప్రజలు వున్నారన్న నిజాన్ని వైకాపా గుర్తించుకోవాలని ఆయన సూచించారు. అర్బన్ తెదేపా అధికార ప్రతినిధి ప్రసాదుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కాకి గోవింద్, గంధంశ్రీను, పల్లాశ్రీను, పులిరమణారెడ్డి, బలిరెడ్డి నాగేశ్వరరావు, ఆడారి రామకృష్ణ, వెన్నెల ఈశ్వరరావు, వియ్యపు కొండబాబు, మహిళానేతలు సిగటపు సుజాత, సర్వసిద్ధి అనంత లక్ష్మి, రోహిణి, పప్పులక్ష్మి, సరోజిని, మంజుల, ప్రభావతి కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా

## అవ్వా జన్మదిన వేడుకలు



అనకాపల్లి : పట్టణంలో నాగార్జున ఫ్యాన్స్ అధ్యక్షులు, గ్రేటర్ అనకాపల్లి జర్నలిస్టు అసిషియేషన్ (గజ), కార్యదర్శి సిహెచ్ అవతారం, (అవ్వ) జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. న్యూకోలనీలో, ఆశ్రయజం బుద్ధ వికాస కేంద్రం, ప్రియ ఫౌండేషన్ బుద్ధిమాన్యం పిల్లలకు, పెన్నులు, పుస్తకాలు, పండ్లు, మిఠాయిలు, సీనియర్ జర్నలిస్టు వెంపలి శివప్రసాద్ చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఇటువంటి పిల్లల మద్య పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం, ఆనందంగా ఉందని అవ్వా అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అపర్ణ, వార్డెన్ జయలలిత, సిబ్బంది, సీనియర్ జర్నిలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# అక్షయపాత్ర ఫౌండేషన్‌తో బ్రాండిక్స్ ఒప్పందం



అచ్యుతాపురం: సెజ్‌లో బ్రాండిక్స్ కంపెనీలో 1,2,3 యూనిట్లలో గల ఉద్యోగులకు నాణ్యమైన భోజనం అందిం చేందుకు అక్షయపాత్ర ఫౌండేషన్ వారితో ఒప్పందం (ఎమ్ ఒయు) జరిగినట్లు బ్రాండిక్స్ భారత్ పార్టనర్ దొరస్వామి అన్నారు. సోమవారం ఆయన అక్షయపాత్ర వైస్ ప్రెసిడెంట్ భక్తదాస్‌తో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా దొరస్వామి మాట్లాడుతూ బ్రాండిక్స్‌లో ఉద్యోగులకు పౌష్టికాహారం కల్గిన పరిశుభ్రమైన ఆహారాన్ని అందించేం దుకు ఈ ఒప్పందం జరిగిందని, సెప్టెంబర్ 16 నుండి ప్రారంభ మౌతుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాండిక్స్ ప్రతినిధి రఘుపతి వీరాస్వామి, ఉధిత వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# గరిక గణపతికి ప్రత్యేక పూజలు



విశాఖపట్నం: జిల్లా జడ్జి కోర్టు ఎదురుగా సిఎంఆర్ షాపింగ్‌మాల్ ప్రాంగణంలో పర్యావరణ హితాన్ని కోరుతూ గణపతి నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన గరిక గణపతికి శ్రీ మహా కామేశ్వరీ పీఠం వ్యవస్థాపకులు మహర్షి యుద్ధనపూడి అయ్యన్నపంతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా విఘ్నేశ్వరునికి ఆరాధన చేసి అష్టోత్తరం నిర్వహించి నివేదన, నీరాజన, మంత్ర పుష్పములు సమర్పించి మరియు గరిక గణపతికి దశవిధ హారతులు అందజేశారు.

ఈ సందర్భంగా మహర్షి యుద్ధనపూడి అయ్యన్నపంతులు ప్రసంగిస్తూ సిఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ ఏర్పాటు చేసిన గరిక గణపతికి లోక కల్యాణార్థం ప్రత్యేక పూజలు శ్రీ మహాకామేశ్వరీ పీఠం తరపున నిర్వహించామని తెలిపారు. గరిక ప్రియుడైన గణపతిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే విఘ్నాలు తొలగి విజయాలు కలిగి సర్వ సౌభాగ్యాలు సమకూరుతాయన్నారు. ప్రతి ఒక్కరూ గణపతిని ఆరాధన చేసి దైవానుగ్రహాన్ని పొందాలని తెలిపారు.

ఈ కార్య క్రమంలో మహర్షి యుద్ధనపూడి అయ్యన్న పంతులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజ శేఖర్, సిఎంఆర్ అధినేత మావూరి వెంకట రమణ, సిఎంఆర్ ప్రతినిధి చంద్రశేఖర్ ఆజాద్ (మాడా), ఉత్తర పీఠాధిపతి మహాశక్తిదేవి, పీఠం కార్యదర్శి వై.విజయ తదితరులు పాల్గొన్నారు.



# విజయభాను

## సంపాదకీయం

### ఒప్పందమే పరిష్కారం

చైనాతో డోక్లామ్ వివాదం రగులుతున్న నేపథ్యంలో నేపాల్ ప్రధాని షేర్ బహుదుర్ దేవుబా భారత పర్యటనకు రావడం, ఒప్పందాలు కుదుర్చుకోవడం హర్షణీయమైన పరిణామం. ఊహించిన రీతిలోనే దేవుబాకు ఘనస్వాగతం లభించింది. ప్రధాని నరేంద్ర మోదీ, దేవుబా మధ్య సమగ్ర చర్చలు సాగడంతో పాటు రెండు దేశాల మధ్య ఎనిమిది ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. సందర్భానుసారం ప్రాంతీయ సంబంధాలు, వ్యూహాత్మక అంశాలు చర్చకు వచ్చాయి. దేవుబా ఉన్నతస్థాయి వ్యాపార బృందంతో తరలివచ్చారు కనుక వాణిజ్యం ప్రధానాంశమైంది. సరిహద్దు మీదుగా సాగే రెండు విద్యుత్ లైన్సను ఇరువురు ప్రధానులు ఉమ్మడిగా ప్రారంభించారు. నేపాల్ సర్వతోముఖా భి వృద్ధికి భారత్ కట్టుబడి ఉంటుందని ప్రధాని మోదీ ఉమ్మడి పత్రికా సమావేశంలో హామీ ఇచ్చారు. నేపాల్ భారత వ్యతిరేక కార్యకలాపాలకు వేదిక కాబోదని నేపాల్ ప్రధాని దేవుబా హామీ ఇచ్చారు. నేపాల్ అభివృద్ధిలో భాగస్వామి కావడం భారత్ అదృష్టమనీ, ఇంధనం, జలవనరులు తదితర రంగాలలో ప్రాజెక్టుల కోసం రెండు దేశా లు ఉమ్మడి కృషి సాగిస్తున్నాయని ప్రధాని మోదీ వివరించారు. నేపాల్‌లో భారత్ చేపట్టే జలవిద్యుత్ కేంద్రానికి (అరుణ్ 3) భూమిని సమకూర్చినట్టు వెల్లడించిన దేవుబా, ఈ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి రావాలని ప్రధాని మోదీని ఆహ్వానించారు. ఇటీవలి వరకు రెండు దేశాల మధ్య ఉద్రిక్త సంబంధాలే ఉన్నాయి. హటాత్తుగా ఈ ఇచ్చికోవడం, పుచ్చుకోవడం సాగడం వెనుక డోక్లామ్ వివాద నేపథ్యం ఉన్నది. నేపాల్‌తో సత్సంబంధాల విషయంలో భారత్ అప్రమత్తమైందని తెలుస్తూనే ఉన్నది. డోక్లామ్ వివాదం తలెత్తగానే భూటాన్ యథావిధిగా భారత్ అనుకూల వైఖరి తీసుకున్నది. కానీ నేపాల్ ఇందుకు భిన్నంగా తాము తటస్థంగా ఉంటామని ప్రకటించింది. నేపాల్ విదేశాం గ మంత్రి కృష్ణ బహదూర్ మహరా తమ తటస్థ వైఖరిని పదిహేను రోజుల కిందట స్పష్టం చేశారు. (భారత్- చైనా) సరిహద్దు వివాదంలో నేపాల్‌ను ఈ వైపు లేదా ఆ వైపు లాగడం జరుగదు. భారత్, చైనా శాంతియుతంగా దౌత్య మార్గాల ద్వారా వివాదాన్ని పరిష్కరించుకోవాలని నేపాల్ కోరుకుంటున్నది అని ఆయన వివరించారు. డోక్లామ్ వివాదం తలెత్తిన తరువాత ఢిల్లీలోని చైనా రాయబారి స్వయంగా నేపాల్ రాయబార కార్యాలయానికి వెళ్ళి మంతనాలు జరిపారు. నేపాల్ తటస్థ దేశం శాంతియుత పరిష్కారాన్ని కోరుతున్నది అంటూ ఢిల్లీలోని నేపాల్ రాయబారి దీప్ కుమార్ భారత్ అనుకూల వైఖరి తీసుకోవడం లేదని స్పష్టంగానే చెప్పారు. డోక్లామ్ గొడవ సాగుతుండగానే చైనా ఉప ప్రధాని వాంగ్ యాంగ్ పాకిస్థాన్‌లో స్వాతం త్ర్య వేడుకలకు హాజరై అక్కడి నుంచి నేపాల్ సందర్శించారు. ఈ సందర్భంగా నేపాల్‌తో ఇంధనంతో పాటు అనేక రంగాలలో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. వచ్చే అక్టోబరులో చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్ నేపాల్ పర్యటిస్తున్నారు. నేపాల్‌ను తటస్థం గా మార్చడంలో చైనా విజయవంతమైందనేది స్పష్టం. డోక్లామ్ ప్రాంతంలో భారత్‌పై ఎదురు సవాళ్లు విసురుతున్న చైనా తాము కశ్మీర్‌లో, కాలాపానీలో ప్రవేశిస్తే ఎట్లా ఉంటుందని హెచ్చరించిం ది. డోక్లామ్ చైనా, భారత్, భూటాన్ దేశాల కూడలిలో ఉన్నది. ఇదే విధంగా కశ్మీర్ భారత్, చైనా, పాకిస్థాన్ సరిహద్దులో ఉన్న ప్రాంతం. కాలాపానీ భారత్, చైనా, నేపాల్ కూడలి. చైనా బెదిరింపుల నేపథ్యంలో భారత్‌కు నేపాల్‌తో ఉద్రిక్తతలను సడలించుకోవలసిన తక్షణ అవసరం ఏర్పడ్డది. ఈ నేపథ్యంలోనే దేవుబా భారత్ పర్యటనకు ప్రాధాన్యం ఏర్పడ్డది. నేపాల్‌లో ఎవరు అధికారం చేపట్టినా తమ మొదటి పర్యటనగా భారత్‌ను సందర్శిస్తారు. దేవుబా కూడా మొదటి విదేశీ పర్యటనగా ఢిల్లీలో అడుగు పెట్టారు. కానీ జూన్‌లో అధికారం చేపట్టిన దేవుబా ఢిల్లీ రావడానికి ముందే, నేపాల్‌తో ద్వైపాక్షిక సంబంధాలను పటిష్టం చేసుకోవడంలో చైనా వేగంగా పావులు కదిపింది. భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తత చైనాకు అనుకూలంగా కలిసివచ్చింది. నేపాల్‌లో మధేసి ఆందోళన మూలంగా 2015 సెప్టెంబరు నుంచి 2016 ఫిబ్ర వరి వరకు ఆ దేశానికి భారత్ నుంచి రవాణా సదుపాయాలు నిలిచిపోయాయి. మందులు, వంటగ్యాస్ మొదలుకొని అనేక వస్తువులకు కొరత ఏర్పడటంతో భారత్ వ్యతిరేకత ప్రబలింది. పథకం ప్రకారం భారత్ తమపై ఒత్తిడి తెస్తున్నదనే అభిప్రాయం నేపాలీలకు ఏర్పడ్డది. దీనిని చైనా అనుకూలంగా మలుచుకున్నది. పెద్ద ఎత్తున నిత్యావసర వస్తువులు సరఫరా చేసింది. రవాణా కోసం దాదాపు ముప్ఫై మార్గాలను తెరిచింది. గత ఏడాది నేపాల్‌కు రుణ సహాయం అందించిన దేశాలలో చైనా భారత్‌ను అధిగమించింది. వన్ బెల్ట్ వన్ రోడ్ సమావేశాన్ని భార త్ బహిష్కరిస్తే, నేపాల్ మాత్రం హాజరైంది. చైనా ఒక్క నేపాల్‌తోనే కాదు, భారత్ పొరుగు దేశాలన్నిటితోనూ సాన్నిహిత్యం పెంచుకుంటూ తన ప్రాబల్యాన్ని విస్తరించుకుంటున్నది.

## నంద్యాల ఎన్నికల విజయం

# తెదేపా పాలనకు నిదర్శనం



సింథియా: నంద్యాలలో వెలువడిన ఉప ఎన్నికల ఫలితాలలో తెదేపా ఘనవిజయం సాధించడం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ పాలనకు, చంద్రబాబు నాయుడు పనితీరుకు నిదర్శనమని పశ్చిమ తెదేపా ఎమ్మెల్యే పి.గణబాబు అన్నారు. సోమవారం మల్కాపురం మరిడిమాంభ కళ్యాణ మండపంలో జరిగిన జీవీయంసీ 49వ వార్డు తెదేపా అధ్యక్షుడు మజ్జిసోమేష్ కుమార్తె శుభకార్యానికి ఎమ్మెల్యే గణబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా పగటి కలలకు నంద్యాల ప్రజలు ఓట్లతో తూట్లు పొడిచారన్నారు. తెదేపా తరపున పోటీచేసిన భూమా బ్రహ్మానందరెడ్డికి ఘన విజయం చేకూర్చిన నంద్యాల ప్రజలకు తెదేపా తరపున ధన్యవాదాలు తెలియజేసారు. ఉత్కంఠ భరితంగా జరిగిన ఈ ఎన్నికలలో లెక్కించిన అన్ని రౌండ్‌లలో ముందంజ ప్రదర్శిస్తూ తెదేపా ఘనవిజయం సాధించడాన్ని వైకాపా జీర్ణించుకోలేకపోతుందని ఎద్దేవా చేసారు. ఈ విజయం రానున్న ఎన్నికలలో వైకాపా గల్లంతకు సూచనగా అభిప్రాయం వ్యక్తం చేసారు. కాకినాడలో జరగనున్న కార్పొరేషన్ ఎన్నికలలో కూడా తెదేపా ఘన విజయం సాధిస్తుందని అన్నారు. ఈ విజయంతో ప్రజలు తెదేపా పట్ల ఎంతగా విశ్వసిస్తున్నారో తేటతెల్లమయ్యిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కాకి పోలిరెడ్డి, పప్పుశ్రీనివాసరావు, నీలాపు జోజిబాబు, ఉరుకూటి డేవిడ్, వై.వి.శ్రీను, అండిబోయిన వంశీకిషోర్, నూనెల శ్రీనివాసరావు( ఆర్మీశ్రీను), కోరాడ శ్రీనివాసరావు, రేవళ్ళ సత్యన్నారాయణ,నూనెల రాజు, కొత్తపల్లి ప్రభావతి, సర్వసిద్ధి శ్రీలక్ష్మి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇనాం భూ భాదితులకు ఇచ్చిన పట్టాలోను షరతులను రద్దు చేయాలి




గాజువాక: నియోజకవర్గంలోని ఇనాం భూ భాదితులకు జీఓ నెం.301 ద్వారా లబ్దిదారులకు ఇచ్చిన పట్టాల్లోని షరతులను రద్దు చేయాలని సి.పి.యం డిమాండ్ చేసింది. సోమవారం గాజువాక తాహశీల్దార్ కార్యాలయం ఆవరణలో సి.పి.యం. గాజువాక జోన్ ఆద్వర్యంలో లబ్దిదారులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సి.పి.యం నాయకులు సుబ్బారావు మాట్లాడుతూ ఎందుకు పనిరాని పట్టాలను ఇచ్చి లబ్దిదారులను దారుణంగా మోసం చేసిన తెదేపా ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పేందుకు లబ్దిదారులు సిద్దంగా వున్నారని హెచ్చరించారు. పట్టాపై పూర్తి హక్కులు పొందాలంటే 5సం. వరకు వేచి వుండాలన్న నిబంధన వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేసారు. జీఓ 296కు 2సం షరతులతో కూడిన హక్కును కల్పించి, ఇనాం భూభాదితులకు ఇచ్చిన పట్టాలో 5సం. తరువాత పూర్తి హక్కు కల్పించిన షరతు ఉండడం దారుణమని అన్నారు. ఇనాం భూ భాదితులకు ఎటువంటి షరతులు లేకుండా పూర్తి హక్కులతో కూడిన పట్టాలు ఇచ్చేవరకు పోరాటం ఆగదని, ఈ పోరాటాన్ని మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో సి.పి.యం నాయకులు, ఇనాం భూ భాదిత కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విజయానికి శుభసూచకం

వేపాడ: నంద్యాల విజయం 2019లో జరగనున్న ఎన్నికల విజయానికి శుభ సూచికమని వేపాడ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శానాపతి తాతారావు, ఎంపీపీ దాసరి లక్ష్మీలు అన్నారు. సోమవారం ఎంపిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మూడేళ్ళ పాలనకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు చేపడుతున్న అభివృద్ధికి నంద్యాల ఓటర్లు తమ మద్ధతును ప్రకటించారన్నారు. ప్రతిపక్షనేత జగన్ ఎన్నికల ప్రచారంలో వాడిన పదజాలంకు ఓటర్లు తగిన బుద్ధి చెప్పారన్నారు. దీనిని గుణపాఠంగా మార్చుకోకపోతే జగన్‌కు జైలే గతన్నారు. కాకినాడ ఎన్నికల్లో కూడా తెలుగుదేశం పార్టీ విజయ ఢంకా మ్రోగించడంఖాయమన్నారు. నిరుపేదల సంక్షేమానికి చంద్రబాబు చేసే కృషిని ఓటర్లు గుర్తించారని రానున్న ఎన్నికల్లో చంద్రబాబే ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. ఈ సందర్భంగా నంద్యాల గెలుపును పురష్కరించుకొని మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా నాయకురాలు గుమ్మడి భారతి, దేశం పార్టీ నాయకుడు జనపరెడ్డి ఈశ్వరరావు, నల్లబిల్లి మహేష్, ఎస్టీ కమిటీ చైర్మన్ కొప్పల అప్పారావు తదితరులు ఉన్నారు.

## 13 ఎన్ఆర్ఎస్‌టిసి కేంద్రాలు మంజూరు

కొయ్యూరు : పాఠశాలలు లేని బడిఈడు పిల్లలు ఉన్న 13 గ్రామాలకు ఎన్ఆర్ఎస్‌టిసి(నాన్ రెసిడెన్సియల్ ట్రైనింగ్ సెంటర్లు) మంజూరయ్యాయని ఎంఇఒ బోడంనాయుడు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని పారికలు, గంపరాయి, టేకురాయి, మునసల, టెంకలపణుకులు, కొర్రపాడు, జోడుమామిడి, కొమ్మనూరు, దడవగొయ్యి, జ్యోతులమామిడి, పిట్టలపాలెం, ఈదులబంద, లోయలపాలెం గ్రామాల్లో వీటిని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ కేంద్రాల్లో వలంటీర్లుగా డిఎడ, బిఎడ్ పూర్తి చేసిన అభ్యర్థులను నియమిస్తామన్నారు. అర్హులైన వారు ఈ నెల 30వ తేదీగా మండల విద్యాశాఖ కార్యాలయానికి విద్యార్హత దృవపత్రాలతో రావాలని తెలిపారు. మరెన్ని వివరాలకు 9440439662 సెల్ నెంబరుకు సంప్రదించాలని ఆయన కోరారు.

## కవి సమయం

### స్వార్థపరులు ప్రజలకు మంచి చేయరు

స్వార్థం అనేది మనిషికి ఉండే దుర్గుణాలలో ఒకటి. స్వార్థం వీడితే మనిషి మనస్సు దైవత్వంతో నిండిపోతుంది. అయితే నేడు అందరిలోనూ స్వార్థం ఎక్కువైపోయింది. దేశాన్ని నడిపించే నాయకులు, అధికారులు స్వార్థంతో దేశప్రగతికి తూట్లు పొడుస్తున్నారు. నాయకులు, అధికారులు స్వార్థచింతన మానితే మనదేశం బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతుంది. తమ వారికి మాత్రమే మేలు జరిగే పథకాలను ప్రవేశపెడుతున్నారు. తమకు అనుకూలమైన చట్టాలు చేస్తున్నారు. ఆ పార్టీ ఈ పార్టీ అవి ఏమీ లేదు. అంతా దొంగలే. ఖరీదయిన ఖద్దరు దొంగలు కాబట్టి మనం నాయకులను ఎన్నుకొనేటప్పుడు మంచి వ్యక్తిత్వం, సేవా దృక్పథం ఉన్నవారిని ఎన్నుకోవాలి. అప్పుడు మనకు మేలు కలుగుతుంది. రాజకీయ నాయకులు తమ విధులను నిజాయితీగా నిర్వర్తిస్తే అధికారులు కూడా సక్రమంగా పనిచేస్తారు. కానీ నేటి నాయకులు ఎన్నికలలో విపరీతంగా ధనాన్ని ఖర్చు చేసి అధికారంలోకి వచ్చాక దానికి పదిరెట్లు ప్రజాధనాన్ని స్వాహా చేస్తున్నారు. ప్రజలు కూడా నోట్లకి ఓట్లను అమ్ముకుంటున్నారు. స్వార్థపరులగు రాజకీయ నాయకుల గురించి ఓ శతకకవి ఇలా వ్రాశాడు.

'క్రూరమృగము నడవి గూల్చ వేటయగును
క్రూరు నూర గూల్చ నేరమగును
స్వార్థపరులు చేయు చట్టము లిట్లుండు
త్రిపురనేని వాణి తెలుగుబాణి'

...కవితా రచన
వడ్లమాని అన్నపూర్ణ

## పంచాంగం

మాసం : భాద్రపద; తిథి: అష్టమి రా.2.11; అనూరాధ రా.11.43; తె.వ.5.54ల

మంగళవారం 29-08-2017

**మేషం** : క్రయ విక్రయ రంగాలలోని వారికి నూతన ఉత్సాహం కానవస్తుంది. కాంట్రాక్టర్లకు అధికమైన ఒత్తిడి తప్పదు. వాహన విషయంలో సంతృప్తి కానవస్తుంది. స్థిరాస్తి క్రయ విక్రయాలకు సంబంధించి ప్రముఖులతో సంప్రదింపులు జరుపుతారు. **వృషభం** : మీ కళత్ర మొండి వైఖరి, కుటుంబీకుల పట్టుదల మనశ్శాంతిని దూరం చేస్తాయి. ఇంటర్వ్యూలలో శ్రద్ధ వహించండి. విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండాలి. విద్యార్థులు ఉన్నత విద్యల కోసం విదేశాలు వెళ్లేందుకు మార్గం సుగమవుతుంది. ఇతరుల ఆంతరంగిక విషయాలలో తలదూర్చకండి. **మిథునం** : రావలసిన బకాయిల విషయంలో మెళుకువ అవసరం. సోదరీ, సోదరులతో ఏకీభావం కుదరదు. ఐరన్, సిమెంట్, కలప రంగాలలో వారికి చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాలు వాయిదా పడటం మంచిదని గమనించండి. లీజు, ఏజెన్సీ, నూతన కాంట్రాక్టులు అనుకూలిస్తాయి. స్నేహ పరిచయాలు విస్తరిస్తాయి. **కర్కాటకం** : ఆహార వ్యవహారాలలో మెళుకువ వహించండి. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. స్త్రీలకు పనివారలతో ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. మీ యత్నాలకు సన్నిహితుల ప్రోత్సాహం, సహకారం అందిస్తారు. ఖర్చులకు సరిపడు ఆదాయం సమకూర్చు కుంటారు. **సింహం** : మీ ఆదాయానికి మించి ఖర్చులు అధికమవుతాయి. మీ సంతానం చదువుల్లో బాగా రాణిస్తారు. నిర్మాణ పథకాలలో పురోభివృద్ధి కానవస్తుంది. ఉద్యోగస్తులు తోటివారి కారణంగా అధికారులతో మాటపడవలసి వస్తుంది. షేర్ మార్కెట్ రంగాల వారికి సామాన్యం. పండ్లు, పూలు, కూరగాయల వ్యాపారస్తులకు లాభదాయకం. **కన్య** : లిటిగేషన్ వ్యవహారాలలో జాగ్రత్త వహించండి. ధనం సమయానికి అందుట వలన సంతృప్తి కానవస్తుంది. బంధు మిత్రులతో సంబంధ బాంధవ్యాలు బాగుగా ఉంటాయి. దైవ, పుణ్య, సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. విద్యార్థులు ఉన్నత విద్యల కోసం చేసే యత్నాలు అనుకూలిస్తాయి. ప్రయాణాలు అనుకూలిస్తాయి. **తుల** : కందులు, ఎండుమిర్చి, స్టాకిస్టులు, వ్యాపారస్తులు సంతృప్తి కానవస్తుంది. రవాణా రంగాలలో వారికి మిశ్రమ ఫలితం కానవస్తుంది. రచయితలకు, పత్రికా రంగంలో వారికి కీర్తి, గౌరవాలు పెరుగుతాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. రాజకీయాల్లో వారికి తెలివితేటలకు మంచి గుర్తింపు లభిస్తుంది. **వృశ్చికం** : కుటుంబీకుల నుంచి సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది. ఫ్యాన్సీ, సుగంధ ద్రవ్య, రసాయన వ్యాపారస్తులకు లాభదాయకం. ఉపాధ్యాయులు ఒత్తిడి సమస్యలకు లోనవుతారు. ఎదుటివారు మీకు సమఉజ్జీలేనని గ్రహించండి. గత అనుభవాలు జ్ఞప్తికి రాగలవు. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్లు అనుకూలి స్తాయి. **ధనుస్సు** : స్త్రీలకు నూతన వ్యక్తుల పరిచయం ఎంతో ఇబ్బంది కలిగిస్తుంది. మార్కెటింగ్ రంగాల్లో వారికి, పత్రికా, ప్రైవేటు సంస్థల్లో వారికి మార్పులు అనుకూలిస్తాయి. ఊహించని ఖర్చులు వల్ల స్వల్ప ఇబ్బందులు తప్పవు. విద్యార్థులకు అతి ఉత్సాహం వల్ల సమస్యలు తలెత్తుతాయి. **మకరం** : ఉపాధ్యాయులకు ఒక సమాచారం ఆసక్తి కలిగిస్తుంది. స్త్రీలు ప్రముఖుల సిఫార్సుతో దైవ దర్శనాలను త్వరగా ముగించుకుంటారు. నూతన అగ్రిమెంట్లు వాయిదా వెయ్యండి. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. నిరుద్యోగులు భవిష్యత్ గురించి పథకాలు వేసిన సత్ఫలితాలు పొందుతారు. ఖర్చులు అధికమవుతాయి. **కుంభం** : ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.రావలసిన డబ్బు చేతికి అందడం వల్ల ఆర్థిక ఇబ్బంది అంటూ ఉండదు. స్త్రీలు తేలికగా మోస పోయే ఆస్కారం కలదు. **మీనం** : ఆర్థిక విషయాల్లో ఒకడుగు ముందుకు వేస్తారు. కాంట్రాక్టర్లకు అధికారులతో అవగాహన కుదరదు. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్లకు, ప్లీడరు గుమస్తాలకు ఒడిదుడుకులు తప్పవు. కొంత మంది మీ సహాయం పొంది మిమ్మల్ని తక్కువ అంచనా వేయటం వల్ల ఆందోళనకకు గురవుతారు.



## సంకీర్తన

# శుభ ఫలితాలనిచ్చే సుబ్రమణ్యస్వామి

ఒకే శరీరంలో ఆరుముఖాలు పన్నెండు చేతులు గల కార్తికేయునికి సహాయకులుగా పార్వతిదేవి నూపురం నుంచి తొమ్మిది మంది వీరులు జనించారు. వీరబాహు, వీరకేసరి, వీర మహేంద్ర, వీర మహేశ్వర, వీర పురంధర, వీర రాక్షస, వీర మార్తాండ, వీరాంతక, వీర ధీర అని వారిని పిల్వడం జరుగుతోంది. విష్ణు ఆదేశం మేరకు శివుడు ఆ బాలుని నుంచి ప్రణవోపదేశం పొందాడు. ఆ కారణంగా సుబ్రహ్మణ్యేశ్వరుడికి, శివగురు, స్వామానాథ, దేశిక అనే పేర్లు వచ్చాయి. కుమారస్వామి ఇంద్రుని కుమార్తె అయిన దేవయానిని, శివమూర్తి కుమార్తె వల్లీదేవిని వివాహమాడాడు. అలాగే ఆ స్వామి నెమలిన తన వాహనంగానూ, కోడి పుంజును తన ధ్వజంగానూ చేసుకున్నాడు. ఆ కారణంగా స్వామి శిఖివాహనుడు, కుక్కుట ధ్వజుడయ్యాడు. సుబ్రమహ్మణ్యేశ్వ రుడి ధ్వజమందు కోడి పుంజు ఉంటుంది. కో అనే ధ్వని ప్రణవమును సూచిస్తుంది. జ్ఞాన భానూదయము నకు ధ్వని సంకేతం. అలాగే స్వామి వాహనమైన నెమలి పురివిప్పి నర్తించునపుడు ఓంకార రూపంలో ఉంటుంది. ఆ కారణంగా స్వామిని ప్రణవ స్వరూపుడిగా చెబుతారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని సేవించే సమయంలో ఉరగేశ్వ రాయనమః మహోర ణాయనమః అని కీర్తించడం జరుగుతోంది. వల్లీదేవి స్వరూపంలో ఉన్నదని, స్వామి కూడా సర్ప రూపంలో ఉంటాడని పురాణాల ద్వారా అవగతమవుతోంది.తెలుగు రాష్ట్రాలలో సుబ్రహ్మణ్య షష్టి పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపు కుంటారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు ఈ పర్వదినం రోజున స్వామికి ఘనంగా పూజలు నిర్వహిస్తారు. సుబ్రహ్మణ్య షష్టిరోజున వేకువజామునే నిద్రలేచి తలంటు స్నానం చేస్తారు. అనంతరం సుబ్రహ్మణ్యేశ్వరునికి సమర్పించడానికి చిలీ (నువ్వులు, బెల్లంతో కలగలిపినది) తయారుచేసి, కొబ్బరికాయలు, అరటిపళ్ళు, పాలు, కోడిగుడ్లతో బయలుదేరుతారు. సుబ్రహ్మణ్యే శ్వరుడు సర్పాకారుడు కావడంవల్ల సమీప ప్రాంతాలలో ఉన్న పుట్టలకు చేరుకుని పుట్టను శుద్ధిచేసి, పసుపు, కుంకుమ బొట్లు, అందమైన ముగ్గులతో అలంకరిస్తారు. అనంతరం, పాలు కోడి గుడ్లను పుట్టలలో వేసి, ప్రసాదాలను, కొబ్బరి కాయలను నివేదిస్తారు. స్వామిని భక్తితో పూజిస్తూ, భజన గీతాలు, భక్తి పాటలతో కీర్తిస్తారు. అనంతరం పుట్ట మన్నును తమ చెవులకు రాసుకుంటారు. అలా చేయడంవల్ల తమకు చెవికి సంబంధించిన వ్యాధులు దరిచేరవని నమ్ముతారు. అలాగే మహిళా భక్తులు, పుట్టలో పాలుపోసి, పుట్ట చుట్టూ భక్తి శ్రద్ధలతో ప్రదక్షిణలు చేస్తారు. సంతాన ప్రాప్తికోసం స్వామిని మనసావాచా ఆరాధిస్తారు. పిల్లలు, స్వామికి ప్రణామాలు అర్పించి మందుగుండు సామాను కాలుస్తారు. అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే సుబ్రహ్మణ్య ఆరాధన శక్తిని, ఐశ్వర్య మహాద్భాగ్యాలను కల్గిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. ఆ సుబ్రహ్మణ్యేశ్వరుని అపార కృపా రసామృతం అందరిమీదా వెల్లివిరియాలని మనసావాచా అందరూ పూజిస్తారు.

**కుజదోష నివారణకు** : పార్వతీపరమేశ్వరుల మంగళ˜రమె%న ప్రేమకు, అనుగ్రహానికి ఐక్యరూపం సుబ్రహ్మణ్య స్వామి. స్వామి అనే నాయధేయం కేవలం సుబ్రహ్మణ్యానికి సొంతం. దేవసేనాధిపతిగా, సకల దేవగణాల చేత పూజలందుకునే దె%వం కుమారస్వామి అని పురాణాలు చెబుతున్నాయి. అలాంటి షణ్ముఖుని అనుగ్రహం పొందగలిగితే స్కంద పంచమి, కుమార షష్టి రోజున స్వామని పూజించాలి. కుమారస్వామని పూజిస్తే గౌరీశంకరుల కటాక్షం మనకు లభించినట్టేనని పురాణాలు చెబుతున్నాయి. శివపార్వతుల తనయుడైన కుమారస్వామి గంగాదేవి గర్భంలో పెరిగాడు. ఆమె భరించ లేకపోవడంతో, ఆ శిశువు రెల్లుపొదల్లో జారిపడింది. ఆ శిశువును కృత్తికా దేవతలు ఆరుగురు స్తన్యమిచ్చి పెంచారు.

జారిపడినందున ఆ శిశువునకు స్కందుడని, రెల్లుగడ్డిలో ఆవిర్భవించడంతో శరవణుడని, కృత్తికా దేవతలు పెంచడంతో కార్తికేయుడని కుమారస్వామి అని పిలుస్తారు. ఇక సుబ్రహ్మణ్యునికి ఉన్న ఆరుముఖాలకు ప్రత్యేకతలు ఉన్నాయి. ఆరు ముఖాల స్వామిగా ఆనందదాయ కుడిగా స్వామి కరుణామయుడిగా భక్తులచే నీరాజనాలు అందు కుంటున్నాడు. అందుచేత ఆషాడ మాస శుక్లపక్ష పంచమి, షష్టి పుణ్యదినాల్లో భక్తులు స్వామిని విశేషంగా సేవిస్తారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# గ్రీవెన్సులో ప్రజలు స్పందన


గ్రీవెన్సులో ప్రజలనుంచి ధరఖాస్తులు స్వీకరణ

కొత్తవలస: స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్సులో ప్రజలు స్పందన పెరిగింది. తహశీల్దార్ కోరాడ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. రెవిన్యూకు సంబందించి 11 పిర్యాదులు, ఇల్లు స్థలాల కోసం అధికంగా పిర్యాదులు అందాయి. ప్రజల నుంచి వచ్చిన పిర్యాదులను విభాగాల వారిగా విచారణ చేసి పరిష్కరిస్తామని తహశీల్దార్ తెలిపారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు గ్రీవెన్సును మండల స్థాయి అధికారులతో సమర్ధవంతంగా నిర్వహిస్తు న్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్పిడిఒ పి. నారాయణరావు, ఇఒడిఅర్డి ఎన్. అప్పల నాయుడు, సిడిపిఒ ఆర్. ఉషారాణి, ఎమ్ఇఒ జి. శ్రీదేవి, ఇరిగెషన్ జెఇ ఉమశ్రీ, వెలుగు ఎ.పి.ఎం ఉమామహేశ్వరరావు, హౌసింగు, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## భారత దేశ క్రికెట్ చరిత్రలో

# సర్ విజ్జి సేవలు ప్రశంసనీయం




విజయనగరం: భారత దేశ క్రికెట్ చరిత్రలో సర్ విజ్జి సేవలు ప్రశంసనీయమని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి పి. అశోక్ గజపతి రాజు అన్నారు. సోమవారం చింతలవలసలో జిల్లా క్రికెట్ అసోసియేషన్ గ్రౌండులో ఎసిఎ-సర్ విజ్జి టోర్నమెంటు 2017ను కేంద్ర మంత్రి ప్రారంభించారు. మొదటిగా ఆంధ్ర-9 ఐఒసి టీము క్రికెట్‌ను ప్రారంభించారురీ టోర్నమెంటులో 8 టీములు ఇతర రాష్ట్రాల నుండి 6 టీములు, రాష్ట్రానికి చెందిన 2 టీములు పాల్గొనున్నాయి. ముందుగా ఆంధ్ర క్రికెట్ అకాడమీ అధికారులు క్రికెట్ టీము క్రీడాకారులను మంత్రికి పరిచయం చేశారు. క్రికెట్ క్రీడాకారులకు విజయాన్ని కాంక్షిస్తూ అశోక్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, క్రీడలకు విజయ నగరం రాజులు ప్రోత్సాహం అందించా రన్నారు. స్వర్గీయ సర్ విజ్జి, పివిజిరాజు క్రికెట్, క్రీడలకు ఎంతోసేవ చేశారని, బిసిసిఐ అధ్యక్షులుగా పనిచేశారని పేర్కొన్నారు. సర్ విజ్జి టోర్నమెంటు 1918లో ప్రారంభించారని, తర్వాత కొన్ని కారణాల వలన జరగలేదన్నారు. విజయనగరం రాజవంశీయులు విజయనగర్ ప్యాలెస్‌ను కోరుకొండ సైనిక్ పాఠశాలకు విరాళంగా ఇచ్చారని, దేశంలో ఉన్న 27 సైనిక్ స్కూల్ మాజీ విద్యార్ధి, ఆంధ్ర క్రికెట్ అకాడమీ పరిపాల నాధికారి జె.త్రినాధరెడ్డి ఈ క్రీడలలో పాలు పంచుకోవడం అభినంద నీయమన్నారు. కార్య క్రమంలో జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ వివేక్‌యాదవ్, జెసి. శ్రీకేష్ లత్కర్, కేంద్రమంత్రి సతీమణి సునీలా గజపతిరాజు, కుమార్తె అదితి గజపతిరాజు, ఎ.పి.క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు జివికె రంగరాజు, జనరల్ కార్యదర్శి సి.హెచ్.అరుణ కుమారి, నార్తజోన్ కార్యదర్శి జివిఎస్.రాజు, విజయ నగరం జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి డా.కింజల్ సుర్వేవాలా, ఆంధ్రక్రికెట్ అకాడమీ సభ్యులు, అధికారులు, క్రికెట్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల తెలుగు తమ్ముళ్ల ఆనందోత్సాహం వేడుకలు



వరవాడ:నంద్యాల తెలుగు తమ్ముళ్ల ఆనందోత్సాహం వేడుకలు పరవాడలో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి నంద్యాలలో తెలుగు దేశం పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సంద ర్భంగా పరవాడ శారదా కళామందిరం వద్ద మండలంలో ఉన్న తెలుగు తమ్ములు ఆనందో త్సాహం వేడుకలను ఘనంగా నిర్వహించారు ముందుగా స్థానిక ఎమ్మెల్యే బండారు సత్య నారాయణమూర్తి పార్టీ వ్యవస్థాపకుడు దివంగత నేత మాజీ ముఖ్య మంత్రికి పూలమాలలు వేశారు. కార్యకర్తలు నాయకులు సమక్షంలో కేకును కట్ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నంద్యాల గెలుపు జగన్‌కి గుణ పాఠమని కార్యకర్తలకు తెలియజేశారు రాబోయే 2019 ఎన్నికల్లో కూడా తెలుగుదేశం పార్టీ గెలుస్తుందని అందువల్ల పార్టీ కార్యకర్త లందరూ పార్టీని బలోపేతం చేయాలని ఆయన సూచించారు కాకినాడలో జరుగుతున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా టీడీపీ కైవసం చేసుకుంటుందనే ఆయన అన్నారు చింత చచ్చినా పులుపు చావనట్లు వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి ప్రజలు ఎంత మభ్యపెట్టిన టిడిపిగెలుపు తధ్యమని వైసిపి నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరవాడ ఎమ్పిపిమాస వరపు అప్పలనాయుడు, జిల్లా ప్రాదేశిక సభ్యులు పైలజగన్నాధరావు, పైల సన్యాశి రాజు, మాజిఎమ్ .పి.పి మాదంశెట్టి నీలభాబు, భొండా సన్నిదేముడు, సీనియర్ నాయకులు రౌతు శ్రీనువాసురావు, వెన్నెలపాలెం ఎమ్పిటిసి రధాల సన్యాశిరావు, కొండలరావు, గొర్లివానిపాలెం ఎమ్పిటిసి గొర్లి శ్రీనువాసు, గొర్లిగొపి, పైల రామచంద్రరావు, రెడ్డి శ్రీనువాసురావు, వియ్యపుచిన్న, బండారు సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు 'వ్యధ విభాగ పరిష్కార వేదిక'

విజయనగరం: ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు గాను 'వ్యధ విభాగ పరిష్కార వేదిక'ను జిల్లా ఎస్పీ పాలరాజు నిర్వహించారు. సోమవారం స్థానిక జిల్లా పోలీసుకార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి 15 దరఖాస్తులను ఎస్పీ స్వయంగా స్వీకరించారు. ఫిర్యాదుదారులతో ఎస్పీ మాట్లాడి, ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటిని పరిష్కరించేందుకు, వాటిపై చర్యలు చేపట్టేందుకు సదరు ఫిర్యాదులను పోలీసు అధికారులకు పంపించారు. వాటిలో కొన్ని ముఖ్యమైన ఫిర్యాదులు... విజయనగరం పట్టణానికి చెందిన నలుగురు మహిళలను డక్కినవీధి ప్రాంతానికి చెందిన నాగులకొండ హరీష్ (అప్పలరాజు) అనే వ్యక్తి కంప్యూటర్ ప్రాజెక్టు వర్కు అప్పగిస్తామని వారి నుండి రూ. ॥22.90 లక్షలు వసూలు చేసినట్లు, అదే విధంగా చేతబడి పేరుతో సుమారు 64 తులాల బంగారు ఆభరణాలను తీసుకొని, ఫిర్యాదుదారులను మోసగించినట్లు వారు ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై ఆయన స్పందించి పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని, కేసు నమోదు చేసి, దర్యాప్తు చేయాలని, విచారణాంశాలను తనకు వెంటనే నివేదించాలని సూచించారు. అదే విధంగా జామి మండలం చింతాడ గ్రామానికి చెందిన అప్పలనాయుడు అనే వ్యక్తి ఎస్పీకి ఫిర్యాదు చేస్తూ భూమి విషయమై తన బంధువైన శ్రీధర్, కొంతమంది ఈనెల 4వ తేదీన గాయపరిచినట్లు, తాను విజయనగరం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందినట్లు, న్యాయం చేయాల్సిందిగా విన్నవించారు. ఈ ఫిర్యాదుపై ఎస్పీ స్పందించి పూర్తిస్థాయి విచారణ చేపట్టి, వివరాలను తనకు వెంటనే నివేదించాల్సిందిగా ఎస్.కోట. సిఐను ఆదేశించారు. విజయనగరం పట్టణానికి చెందిన పద్మావతి అనే వ్యక్తి తన భర్త ద్వారా సంక్రమించిన ఇంటిని తన కుమారుడు తన పేరున వ్రాయమని శారీరకంగా, మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఎస్పీ సీనియర్ సిటిజన్స్ హక్కులను పరిరక్షించాలని, ఉభయ వర్గాలను పిలిపించి కౌన్సిలింగు నిర్వహించాలని, నిరాకరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజయనగరం డిఎస్పీని ఆదేశించారు. డెంకాడ మండలం మోదవలసకు చెందిన సరోజిని తన భర్త కూలీ పనిచేస్తున్నట్లు, తన అత్త, ఆడపడుచు తన భర్తను, తనని వేధిస్తున్నట్లు, ఆస్తిలో హక్కు ఇవ్వమని చెపుతున్నట్లు, తాము ఉన్న ఇంటిని ఖాళీ చేయమని బెదిరిస్తున్నట్లు, ఇప్పటికే చాలాసార్లు తమపై డెంకాడ పోలీసు స్టేషనులో ఫిర్యాదులు చేసినట్లు, న్యాయం చేయమని కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ ఇరువురుకు ఫ్యామిలీ కౌన్సిలింగు నిర్వహించాలని, వాస్తవాలు తెలుసుకొని, తగిన చర్యలు చేపట్టాలని డెంకాడ ఎస్.ఐ.ను ఎస్పీ ఆదేశించారు.

ఫిర్యాదుల విభాగానికి వచ్చే ఫిర్యాదులను జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించి, వాటిపై తక్షణం స్పందించాలని, వాటి పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను తనకు వెంటనే నివేదించాలని ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ సంవత్సరంలో 522 ఫిర్యాదులు స్వీకరించగా, వాటిలో 363 ఫిర్యాదులు పరిష్కారం కాగా ఇంకా 159 ఫిర్యాదులు పరిష్కార దశలో ఉన్నట్లుగా జిల్లా ఎస్పీ జి.పాలరాజు తెలిపారు.

# అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలి

- వచ్చే నెల 11 నుండి ఇంటింటికి టీడీపీ విజయం చేయాలి
- కార్యకర్తలకు మంత్రి అయ్యన్న దిశానిర్దేశం

నర్సీపట్నం : రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను గూర్చి ప్రజలకు తెలియజేయాలని రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలుగుదేశం కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. సోమవారంతన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పార్టీ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం దేశంలో ఎక్కడా లని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒకదాని తర్వాత ఒకటిగా పూర్తి చేస్తున్నామన్నారు. చంద్రన్న బీమా, విద్యార్ధినులకు సైకిళ్ల పంపిణీ, తల్లీబిడ్డా ఎక్స్‌ప్రెస్ వంటి పథకాలను అందరికీ తెలియ జెప్పాలన్నారు.

సిసి రోడ్ల నిర్మాణం, చెరువుల అభివృద్ధి వంటివాటి మూలంగా గ్రామీణ ప్రాంతాల వారికి కలిగే లాభాలను గూర్చి విశదీకరించాలని పేర్కొన్నారు. 11వ తేదీ నుంచి చేపట్టబోయే ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో ఈ విషయాలన్నింటిని తెలియపరచాలన్నారు. అలాగే పార్టీతో సంబంధంలేకుండా అర్హులైన లబ్ధిదార్లను గుర్తించి వారికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని చెప్పారు. పార్టీ విధి విధానాలు, అమలు చేస్తున్న పథకాలను గూర్చి క్షుణ్ణంగా తెలుసుకొనేందుకు శిక్షణా కార్య క్రమాలు నిర్వహిస్తున్నారని, వాటిలో పాల్గొంటే ప్రజాసేవ ఏ విధంగా చేయాలో తెలుస్తుం దన్నారు. వివిధ అభివృద్ధి పథకాలను గూర్చి కరపత్రాలు ద్వారా తెలియజేయాలన్నారు. రాష్ట్రంలో 45లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నామని, నర్సీపట్నం నియోజకవర్గంలో 90 చెరువుల అభివృద్ధికి రూ.14కోట్లు చేశామని, రూ.20కోట్లతో 32 కి.మీ కాలువలు లైనింగ్ పనులు చేపట్టామని, చెక్ డ్యామ్‌ల నిర్మాణానికి రూ.10కోట్లు మంజూరు చేశామని చెప్పారు. ఈ సంవత్సరంలో మరో రూ.35కోట్లు మంజూరు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఎస్సీ, బిసి, కాపు, బ్రాహ్మణ కార్పొరేషన్ల ద్వారా రుణాలు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. దాదాపు అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు పూర్తి చేశామని, అంగన్వాడీ భవనాలు, పంచాయతీ భవనాలు నిర్మించామని, శ్మశానాలు అభివృద్ధి చేశామని చెప్పారు. నియోజవర్గంలో లక్షా 50 వేల మంది చేత చంద్రన్న బీమా కట్టించామని తెలిపారు. ఈ సమావేశంలో నాలుగు మండలాల ఎంపిపి, జెడ్పీటీసీ, మండల అధ్యక్షుడు వివిధ సంఘాల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ వైద్యాలయంలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీలు

అనకాపల్లి : పట్టణంలోని ఎన్టీఆర్ వైద్యాలయంలో రోగులకు అందుతున్న సేవలను ఎమ్మెల్యే పీలా గోవింద సత్య నారాయణ సోమవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంఘా రోగులతో మాట్లాడి వైద్యులు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. ఈ సంధర్భంఘా కొందరు రోగులు మాట్లాడుతూ కొంత మంధి నర్సులు దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఫిర్యాదు చేశారు. వెంటనే అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ జగన్మోహన్‌ను ఆదేశించారు. అలాగే వైద్య పరికరాలపై దుమ్ము, దూళి చేరి ఉండడం గమనించి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు డాక్టర్ పీలా శ్రీకాంత్, టిడిపి అర్బన్ కమిటీ ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర పాల్గొన్నారు.

# ఘనంగా పైలా జన్మదిన వేడుకులు



పరవాడ: పరవాడ మండల ప్రజల ప్రియతమ నాయకులు, పిలిస్తే పలికే స్వభావం కలవారు, వైయస్అర్ సిపి సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, పరవాడ ఎమ్.పి.టి.సి. అయిన పైల శ్రీనువాసురావు జన్మదిన వేడుకులు తనస్వగ్రాహంలో ఘనంగా జరిగాయి. ముందుగా బొంకులు దిబ్బయూత్ వారి అధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరము యూత్ ప్రతినిదులు జన్మదిన శుభాకాంక్షలు తెలియ పరిచారు. ఈ కార్యక్రమంలో మాజిఉపసర్పంచ్ పైల రమణబాబు, బండారు రామరావు, చీపురుపల్లి శ్రీను, లాలంనాయుడు, మరియు బొంకులు దిబ్బ యూత్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరము పరవాడ మండలములో గలవైయస్ అర్ సిపి కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియ పరిచారు.

## బొంకులదిబ్బ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు

పరవాడ: మండల కేంద్రమైన పరవాడలో బొంకుల దిబ్బ యూత్ వారి ఆధ్వర్యంలో జరుగుచున్న సిద్దివినాయక మహోత్సవములు సందర్భంగా గ్రామస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ కబడ్డీ పోటీలను పరవాడ ఎమ్.పి.టి.సి పైల శ్రీనువాసురావు ముఖ్య అతిథిగా హజరై పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పైలరమణబాబు, బండారు రామరావు, బొంకుల దిబ్బ యూత్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్రభారతి స్కూల్ యాజమాన్యంపై

# చర్యలు తీసుకోవాలని ఆర్డీవోకు ఫిర్యాదు

- 24 గంటల్లో స్పందించకపోతే చర్యలు తప్పవు
- ఫోన్‌లో స్కూల్ యాజమాన్యాన్ని ఆదేశించిన ఆర్డీవో


ఆర్డీవోకు తమ గోడును వినిపిస్తున్న దృశ్యం

నర్సీపట్నం : నర్సీపట్నంలో గల రవీంద్రభారతి స్కూల్ యాజమాన్యం విద్యాహక్కు చట్టం ఉల్లంఘనపై క్రిమినల్ చర్యలు తీసుకొని, మా పిల్లల విద్యా భవిష్యత్‌కు న్యాయం చేయాలని నర్సీపట్నం ఆర్డీవో కె.సూర్యారావుకు బాధిత విద్యార్థుల తల్లి దండ్రులు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తల్లి దండ్రులు ఉమాశంకర్, ఆర్.కృష్ణవేణిలు మాట్లాడుతూ నర్సీపట్నంలో రవీంద్రభారతి స్కూల్ ఏర్పాటు చేసినప్పటి నుండి బాలం తేజ్వసిని, బాలం జశ్వంత్‌కుమార్, బాలం లోహిత్ కుమార్‌లు, బాలం జితేంద్ర, రాయి హేమలత చదువుతున్నారన్నారు. అయితే ఈ స్కూల్ ప్రిన్సిపాల్ గౌతమ్ గత సంవత్సరం ఫీజులతో ఈ సంవత్సరం కూడా కొనసాగించమని మాకు చెప్పి రూ.25వేలు మా పిల్లలు అందరి చేత పుస్తకాలు కొనిపించి ఇప్పుడు అధిక ఫీజులు కట్టమని మాపై ఒత్తిడి చేస్తూ మోసం చేస్తున్నారన్నారు. మేము నిరుపేద కుటుంబీకుల, పిల్లలకు ఫీజు కట్టలేదని, స్కూల్‌కి రానివ్వలేదన్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ఏ స్కూల్ వారు అయితే స్కూల్‌కి రావొద్దు అనడం నేరం, మా పిల్లలను అర్థాంతరంగా మధ్యలో స్కూల్‌కి రావొద్దు అనడం పిల్లలు విద్యా భవిష్యత్ నాశనమౌతుందన్నారు. కావున పిల్లల భవిష్యత్ దృష్ట్యా స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. దీనిపై ఆర్డీవో స్కూల్ యాజమాన్యంతో ఫోన్‌లో మాట్లాడి 24 గంటల్లో స్పందించకపోతే డిఇఒకు లేఖ రాస్తానన్నారు. పిల్లలను వేధిస్తే చాలా సీరియస్ ఉంటుందని, ఇటువంటి సమస్య పునరావృతం కాకుండా చూడాలని స్కూల్ యాజమాన్యాన్ని ఆర్డీవో ఫోన్‌లో ఆదేశించారు.




**IN THE HONOURABLE COURT OF THE DIST. CONSUMERS FORUM-II AT VISAKHAPATNAM.**

**C.C.18/2017**

**Between:**
**Sri.P.Appala Naidu & 25 others...Complainants**
**And :**
**Kurmapu Sampath Rao ...Opposite Party**
**To**
**O.P:- Kurmapu Sampath Rao,**
**S/o.K.Raja Rao, # 7-56,**
**Prasanthi nagar, Sanjeev nagar colony,**
**Pedagadhili, Visakhapatnam.**

Please take notice that the complainants filed a complainant against you to implead you as opposite party in the case C.C.18/2017 and the said case has been posted to **04-09-2017** for your appearance in the above court at **10.30 A.M** if you fail to attend the court as the above mentioned day either in person or through an all authorised person, the case will be heard and determined in your absence.

**// By Order of the Court//**

Visakhapatnam,
Dt:29-08-2017

**S.MADHUSUDHANA RAO**
**Advocate**
**Mustafa Colony, TIC Point,**
**Arilova, Visakhapatnam.**
**Cell No:9393962877**

**మహారాజశ్రీ విజయనగరం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**IA.1225/2016; IA1201/2016; O.S.333/2016**

**Between:-**
**Padi Dhanunjaya ...Plaintiff/Petitioner**
**And :**
**Mulam Eswari andOthers...Defendants/Respondents**

**Notice To,**
1. **Mulam Eswari W/o.Late Kamalakara Rao Ladies Tailor, Chinna Mandala Street, Srikakulam.**
2. **Mulam Khagesh, S/o.Late Kamalakara Rao, Rest ditto**
3. **Mulam Laharika D/o.Late Kamalakara Rao, Rest ditto**
**(2 and 3 being minors, represented by their another and guardian Mulam Eswari)**

పై నెంబరు దావాలోను, పిటిషనులోను మీకు అనేకసార్లు పై కోర్టు నుండి నోటీసులు పంపినా మీరు తీసుకోనందున సదరు దావాలోను, పిటిషనులలోను, మీకు నోటీసు నిమిత్తం **తే.12.09.2017 దీకి** పై కోర్టులో వాయిదా వున్నది. పై దావాలోను పిటిషన్లులోను మీకు ఆక్షేపణలున్న ఎడల **తే.12.09.2017దీన ఉదయం 10-30 గం॥కు॥** పై కోర్టులో హాజరై మనవి చేసుకొనవలెను. లేనిచో సదరు దావా, పిటిషన్లు మీ పరోక్షమందు తీర్మానించబడును.

**ఇట్లు**
**J.Bheemasena Rao**
**Advocate for Plaintiff**
**Vizianagaram.**
**Cell No: 9441053628**

**మహారాజశ్రీ విజయనగరం ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**O.S.335/2016**

**Between:-**
**N.V.S.Murthy ...Plaintiff**
**And :**
**A.V.S.Joga Rao ...Defendant**
**To,**
**D1 A.V.S.Joga Rao @ A.J.Rao**
**S/o.Late Appili Krishna Murthy,**
**C/o.Srivenu Textiles, Nighties Business.**
**D.No.8-24-33/4, Thotapalem, Vizianagaram.**
**D2 Appili Srinivasa Rao**
**S/o.Late Krishna Murthy**
**C/o.Srivenu Textiles, Nighties Business.**
**D.No.8-24-33/4, Thotapalem, Vizianagaram.**

పై నెంబరు దావాలో మీకు అనేకసార్లు నోటీసులు పంపినా మీరు తీసుకోనందున సదరు దావా మీకు నోటీసు నిమిత్తం పై దావా **తే.08-11-2017దీకి** వాయిదా వున్నది. సదరు దావాలో మీకు ఆక్షేపణలున్న ఎడల మీరు **తే.08-11-2017దీన ఉదయం 10-30 గం॥లకు** పై కోర్టులో హాజరై మనవి చేసుకొనవలెను. లేనిచో పై దావా మీ పరోక్షమందు తీర్మానించబడును.

**ఇట్లు**
**J.Bheemasena Rao**
**Advocate for Plaintiff**
**Vizianagaram.**
**Cell No: 9441053628**

**మహారాజశ్రీ విజయనగరం ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**O.S.334/2016**

**Between:-**
**N.V.S.Murthy ...Plaintiff**
**And :**
**A.V.S.Joga Rao @ A.J.Rao ...Defendant**
**To,**
**A.V.S.Joga Rao @ A.J.Rao**
**S/o.Late Appili Krishna Murthy,**
**C/o.Srivenu Textiles, Nighties Business.**
**D.No.8-24-33/4, Thotapalem, Vizianagaram.**

పై నెంబరు దావాలో మీకు అనేకసార్లు నోటీసులు పంపినా మీరు తీసుకోనందున సదరు దావా మీకు నోటీసు నిమిత్తం పై దావా **తే.08-11-2017దీకి** వాయిదా వున్నది. సదరు దావాలో మీకు ఆక్షేపణలున్న ఎడల మీరు **తే.08-11-2017దీన ఉదయం 10-30 గం॥లకు** పై కోర్టులో హాజరై మనవి చేసుకొనవలెను. లేనిచో పై దావా మీ పరోక్షమందు తీర్మానించబడును.

**ఇట్లు**
**J.Bheemasena Rao**
**Advocate for Plaintiff**
**Vizianagaram.**
**Cell No: 9441053628**

### కాకినాడ నగర పాలక సంస్థ సాధారణ ఎన్నికల

# ప్రక్రియల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి



కాకినాడ : కాకినాడ నగర పాలక సంస్థ సాధారణ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేపట్టామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కార్తికేయ మిశ్రా తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక రంగరాయ వైద్య కళాశాలలో కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో జిల్లా కలెక్టర్ నగర పాలక సంస్థ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ నగర పాలక సంస్థ పరిధిలోని 48 వార్డులకు 29వతేదీ మంగళ వారం జరగనున్న పోలింగ్‌లో 229373 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించు కోనున్నారని, ఇందుకు 196 పోలింగ్ స్టేషన్లు, ప్రతిపోలింగ్ స్టేషన్‌కు సగటున 1170 మంది ఓటర్లు ఉంటారన్నారు. ఈ ఎన్నికల నిర్వహణకు 17 మంది రిటర్నింగ్ అధికారులు, 17 సహాయ రిటర్నింగ్ అధికారులు, 196 మంది ప్రిసైడింగ్, 196 మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులు మరో 20 మంది రిజర్వులో ఉంటారన్నారు. 1719 మంది పోలింగ్ సిబందినినియమించడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ విధించామన్నారు. ఈ సందర్భంగా 48 గంటలముందు మరియు కౌంటింగ్ రోజున అన్ని మద్యం షాపులు, బార్ల మూసివేతకు ఉత్తర్వులు జారీచేశామన్నారు. ఓట్ల లెక్కింపు రోజు సెప్టెంబర్ 1వ తేదీ శుక్రవారంనాడు ఓట్ల లెక్కించు ప్రభుత్వ సంస్థలకు శెలవు ప్రకటించామన్నారు. ఓటర్లు కమీషన్ సూచించిన గుర్తింపు కార్డులలో ఏదేని ఒకటి పోలింగ్ కేంద్రంలో చూపించి ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ మున్సిపల్ కమీషనర్ అలీమ్ భాషా, సమాచార శాఖ డిడి ఎం ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు పెంచండి... పర్యావరణాన్ని కాపాడండి



అమలాపురం : మొక్కలు పెంపకంతో పర్యావరణాన్ని కాపాడాలని ఆత్మా ఛైర్మన్ లింగోలు వెంకన్న(పెదకాపు) అన్నారు. వనం-మనం కార్యక్రమంలో భాగంగా మండలంలో జనుపల్లి గ్రామం బాలయోగి స్టేడియం ప్రక్కన మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పెదకాపు మాట్లాడుతూ మొక్కలను పెంచడమే కాకుండా వాటిని రక్షించుకోవలసిన బాధ్యత అందరిపైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చుట్టుగుళ్ల జ్యోతి సత్తిబాబు, ఎంపిటిసి ఈతకోట సత్యవతి, వేమన అన్నవరం, వేమన బాబూరావు, ఈతకోట నాగేశ్వరరావు, పోలిశెట్టి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## క్యారమ్ ఛాంపియన్‌షిప్‌కు విద్యార్థుల ఎంపిక





యానాం : యానాం క్యారమ్ క్లబ్‌లో శిక్షణపొంది అత్యంత ప్రతిష్టాత్మకమైన 63వ నేషనల్ స్కూల్ గేమ్స్ క్యారమ్స్ చాంపియన్‌షిప్ పోటీలకు ఇద్దరు విద్యార్థులు ఎంపిక అయినట్లు యానాం క్యారమ్ క్లబ్ అధ్యక్షులు రక్షా వేణుగోపాలరాజు, కార్యదర్శి ఓడ మెరియా ఫ్రాన్సిస్ ఒక ప్రకటనలో తెలిపారు. 2017-18వ సంవత్సరంనుందు క్యారమ్ చాంపియన్‌షిప్ ఎంపికలో భాగంగా నిర్వహించిన పోటీలలో విజయం సాధించడమే కాక రాష్ట్ర స్థాయిలో పుదుచ్చేరిలో నిర్వహించిన పోటీలో పొన్నాడ సతీష్‌చంద్ర, నల్లా వీరవేణి విజయం సాధించారన్నారు. త్వరలో మధురైలో జరగబోవు జాతీయ పోటీలలో విజయం సాధించాలని క్యారమ్ క్లబ్ సభ్యులు అశాభావం వ్యక్తంచేశారు.

## నూతన కార్యవర్గం ఎంపిక

యానాం : యానాంలోని అన్ని వస్త్ర వ్యాపారుల సంస్థల యాజమాన్యంతో యానాం క్లాత్ అండ్ రెడిమేడ్ మర్చంట్ ఆసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం ఉదయం యానాం వర్తక సంఘం గౌరవ అధ్యక్షులు ఎం. సత్యభాస్కర్, అధ్యక్షులు నల్లా వెంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో వర్తకులు ఎదుర్కొనే అనేక సమస్యలపై చర్చించి ఒక సంఘాన్ని ఏర్పాటుచేయాలన్న సభ్యుల తీర్మానానికి అనుగుణంగా నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. అధ్యక్షులుగా వరలక్ష్మీ కట్ పీసెస్‌కు చెందిన ఎం సూరిబాబును, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్ కట్‌పీసెస్‌కు చెందిన పి. శ్రీనివాసును, కార్యదర్శిగా ఆది ఫేషన్ స్టోర్స్‌కు చెందిన ఎస్. వీరబాబును, సహాయకార్యదర్శిగా ఎంకెఆర్‌కు చెందిన వి. చిన్నా, కోశాధికారిగా శ్రీ వెంకటేశ్వర మెన్స్‌వేర్‌కు చెందిన కె. శ్రీనివాసురావును మరో ఎనిమిదిమందిని ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఎన్నుకున్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు "చల్లా" వితరణ

ఆలమూరు : మండల పరిధి చెముడులంకలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలోని బాధితులకు సోమవారం వైయస్సార్‌సిపి రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి, ఆలమూరు మండల శ్రీకృష్ణదేవరాయ కాపు అభ్యుదయ సంఘం అధ్యక్షులు చల్లా ప్రభాకరరావు రూ.10వేలు విరాళం అందజేసి తన వితరణను చాటుకున్నారు. బాధితుడైన సీతారామయ్య కుటుంబాలకు ఈ సహాయం అందజేసారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ దూలం రామలింగేశ్వరరావు, ఆలమూరు కాపు సంఘం అధ్యక్షులు చల్లా సత్యనారాయణ (నానాజీ), కార్యదర్శి ఎలుగుబంట్ల సాయిబాబు, కాపునాయకులు చల్లా భూషణం, సామంతుల తాతారావు, వెంపల సత్తిబాబు, సిహెచ్.పెరుమాళ్లు, మెండు శ్రీను, శ్రీపతి వీర్రాజు, చిన్నం హరినాధ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

### నవోదయకు ఎంపికైన సద్గురు స్కూల్ విద్యార్థి



ఆలమూరు : మండల కేంద్రం ఆలమూరు శ్రీ సద్గురు స్కూల్‌లో చదువుతున్న పినపళ్ల గ్రామానికి చెందిన సలాది వీరదుర్గా గంగా చరణ్ నవోదయ ప్రవేశ పరీక్షకు ఆలమూరు మండలం నుండి ఎంపికైన ఏకైక విద్యార్థి. గంగా చరణ్ ఎంపిక పట్ల ఎంఈఓ ఐ.రాజేశ్వరరావు, సద్గురు స్కూల్ డైరెక్టర్లు ఎస్.రఘురామ్ గణేష్, ఎమ్. రాఘవేంద్రరావు, విద్యార్థి తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు అభినందించారు.

# కాంగ్రెస్‌కు మల్లాడి రాజేంద్ర రాజీనామా

కాకినాడ : కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మల్లాడి రాజేంద్ర ప్రసాద్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రఘువీరారెడ్డికి రాజీనామా పత్రాన్ని కాకినాడలో అందచేశారు. కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ జిల్లా కన్వీనర్‌గా ఇప్పటివరకు పనిచేశారు. 1996 నుండి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించిన మల్లాడి రాజేంద్ర పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీగా, జాయింట్ సెక్రటరీగా 2012 నుండి ఇప్పటి వరకు పిసిసి కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. అనేక ఏళుగా ఎన్నో సేవా కార్యక్రమాలతో పార్టీకి సేవలు అందించిన ఆయన కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ సరైన గుర్తింపు ఇవ్వకపోవడంతో నిరసనగా పార్టీకి రాజీనామా చేశారు. ఆయన పార్టీకి దూరంమవ్వడం కాంగ్రెస్‌కు పెద్ద దెబ్బ ఆయన ప్రస్తుతం ఏ పార్టీలో చేరుతారన్నది ప్రకటించలేదు.

పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావుకు అత్యంత ఆప్తుడుగా పేరొందిన ఆయన ఏ పార్టీలో చేరుతారన్నదానిపై చర్చించిన అనంతరం నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. కార్పొరేషన్ ఎన్నికల్లో ఆయన మౌనంగా ఉండటం కాంగ్రెస్ కార్పొరేట్‌లకు పెద్దదెబ్బ. అధిష్టానం ఎన్నికల్లో గుర్తించక పోవడం పార్టీ దివాళాకోరుతనం తెటతెల్ల మవుతుంది. కాంగ్రెస్‌కు చాలామంది నాయకులు దూర మవ్వడంతో పార్టీకి ప్రాబల్యం తగ్గిపోతుంది.

## "చల్లా" ను గృహనిర్భందం చేసిన పోలీసులు



ఆలమూరు : మండల శ్రీకృష్ణదేరాయ కాపు అభ్యుదయ సంఘం మండలాధ్యక్షుడు చల్లా ప్రభాకరరావును సోమవారం పోలీసులు గృహనిర్భందం చేసారు. సమాచారం తెలిసిన కాపు నాయకులు ఆయన గృహానికి చేరుకుని నిర్భందంపై నిరసన తెలియజేసారు. ఈ నిరసన కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయ కాపు గ్రామ అధ్యక్షులు చల్లా సత్యనారాయణ (నానాజీ), ఎలుగుబంట్ల వెంకన్న, బూరయ్య, నామన దుర్గాప్రసాద్, చల్లా భూషణం, చిన్నం చిన్న తదితరులు పాల్గొన్నారు.

## అతి తక్కువగా అధికారులు హాజరు అర్జీలు లేనే లేవు

ఆలమూరు : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారుల హాజరు అతితక్కువగా వుండగా అర్జీలు అసలు లేనే లేవు. అయితే మండల పరిధి చెముడులంక గ్రామానికి చెందిన 30మంది ఉపాధికూలీలు తమకు 3నెలలుగా కూలీసొమ్ము ఇవ్వటం లేదని ప్రజావాణిలో అధికారులకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో ఉదయం 11 గం.లకు చేరుకోగా, సంబంధిత అధికారి ఏపిఓ ఏ.వి. రామారావు రాకపోవడంతో సుమారు ఒకటిన్నరగంటలు పాటు వారు నిరీక్షించారు. దీంతో ఎంపిడిఓ నాతి బుజ్జి ఆలస్యం కావడంపై సంజాయిషీ అడిగారు. అలాగే ప్రజావాణికి రాని అధికారుల సమాచారం కలెక్టర్‌కు పంపించమని సీనియర్ అసిస్టెంట్‌ను ఆమె ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ పి.వి.ఎస్.ఆర్.కృష్ణమూర్తి, ఈఓపిఆర్ డి పి.బొజ్జి రాజు, మండల వ్యవసాయాధికారి కె.వి.ఎన్. రమేష్‌బాబు, హౌసింగ్ ఏఈ ఎస్.జేజి బాబు, పంచాయితీరాజ్ ఏఈ వి.లీలా మనీషా, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నంద్యాల విజయంపై టిడిపి శ్రేణులు సంబరాలు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరంలో నిన్న జరిగిన నంద్యాల టిడిపి విజయంతో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి భూమా.బ్రహ్మనందరెడ్డి తమ సమీప అభ్యర్థి శిల్పా.మోహన్ రెడ్డి పై 27,466 ఓట్ల మెజారిటీతో గెలుపొందడంపై అన్నవరంలో తెలుగుదేశం టౌన్ ప్రెసిడెంట్ వీర్ల.సూరిబాబు ఆద్వర్యంలో తెలుగుదేశం కార్యకర్తలు కొండదిగువన సత్యదేవుని తొలి పాంచాల వద్ద కొబ్బరికాయలు కొట్టి స్వీట్లు పంచిపెట్టి సంబరాలు చేసుకొన్నారు.ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు వీర్ల.సూరిబాబు, న్యాయవాది రాజాల.చిట్టిబాబు, బలువు.రాంబాబు, బండారు.రాంబాబు, మండల వైస్ ప్రెసిడెంట్ బొమ్మిడి.సత్తిబాబు, మడ్డు.వీరబాబు, నరహరశెట్టి.ప్రకాష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### ఘనంగా కుమారి హైందవి కార్తిక

# జన్మదినోత్సవ వేడుకలు





విశాఖ సిటీ : నగరానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, ఆల్‌వెల్ కన్‌స్ట్రక్షన్స్ & డెవలపర్స్ ఎండీ, హెూటల్ ఆర్ ఆర్ గ్రాండ్, శ్రీ కార్తికా రిసార్ట్స్ ఎండీ, గ్రేటర్ విశాఖ 37వ వార్డు వైకాపా అధ్యక్షుడు బొడ్డేటి నాగేశ్వరరావు (నాగు) అనూరాధ దంపతుల గారాపట్టి అయిన కుమారి హైందవి కార్తిక జన్మదినోత్సవ వేడుకలు స్థానిక హెూటల్ ఆర్ ఆర్ గ్రాండ్‌లో ఘనంగా నిర్వహించారు.

ఈ వేడుకలకు అతిధులుగా విచ్చేసిన పలువురు హైందవికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి పలువురు ఆనందోత్సాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ గ్రూప్ సంస్థల యజమాని డాక్టర్ విజయ ప్రసాద్ మళ్ల సతీమణి అరుణ కుమారి తన వంతు శుభాకాంక్షలను కుమారి హైందవి కార్తికకి తెలియజేశారు. మాజీ పీసీసీ సంయుక్త కార్యదర్శి, జైభారత్ నగర్ గ్రామాధ్యక్షుడు బొగ్గు శ్రీను, ఉత్తర నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త తైనాల విజయకుమార్, నానమ్మ అచ్చయ్యమ్మ హైందవి కార్తికకు తన ప్రత్యేక దీవెనలు అందించారు. అక్క సుచిత్ర, పిన్ని హేమ, పెదనాన్న నర్సింగరావు ఫ్యామిలీ, పెదనాన్న శంకరరావు, ధనలక్ష్మి దంపతులు, కర్రి కృష్ణారావు, విజయ దంపతులు, పాలమరశెట్టి గణేశ్వరరావు దంపతులు, గోపి దంపతులు, మరియు కుటుంబ సభ్యులు హైందవి కార్తికకు నిండునూరేళ్లు చల్లగా ఉండాలని, మంచి విద్యాబుద్ధులు కలిగి ఉండాలని దీవించారు.








# పుట్టిన రోజున సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో అభినందనీయం













( మొదటి పేజీ తరువాయి )

ముందుగా బొగ్గు శ్రీను మిత్రమండలి ఏర్పాటు చేసిన ఈ జన్మదినోత్సవాలలో పలువురు పేదవారికి పండ్లు, చీరలు, బియ్యం, రేషన్ తదితర సామగ్రి పంపిణీ చేశారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి జన్మదినోత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ తోటి వారికి సహాయ పడిన నాడే జీవితంలో ఉత్కృష్టమైన దశ కలుగుతుందని, సహాయాన్ని అందుకున్న వారు మనలను మనస్ఫూర్తిగా శతమానం భవతి అని ఆశీర్వదిస్తారని పేర్కొన్నారు. ఆ దీవనలే వ్యక్తికి ఆయుషును పెంచుతాయని ఆశీర్వదించారు.

బొగ్గు శ్రీను ఇప్పటికే చేసిన సేవలు నిరుపమానమని స్తుతిస్తూ అతను చేపట్టిన సేవా కార్యక్రమాల గురించి వివరించారు. 37వ వార్డులో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను గుర్తుచేస్తూ తన స్వార్థంతో తన వార్డునే కాకుండా పక్క వార్డులలో కూడా చేపట్టిన కార్యక్రమాలు గురించి వివరించారు. ఇటువంటి వ్యక్తి జీవితంలో మరిన్ని శిఖరాలను అధిరోహించాలని కోరారు.

కేవలం పుట్టిన రోజు వేడుకలంటే కేక్ కటింగ్‌లు, మిత్రులతో షికార్లు, సినిమాలే కాకుండా ప్రజా సంక్షేమానికి పలు కార్యక్రమాలు చేపట్టడం ఎంతైనా ముదావహమని పేర్కొన్నారు. జన్మదినం వేడుకనాడు మొక్కలు నాటడం, రక్తదాన శిబిరం నిర్వహించడం, పేద ప్రజల సంక్షేమానికి సేవా కార్యక్రమాలు చేపట్టడం, దేవాలయాల అభివృద్ధికి పలు కీలక నిర్ణయాలు తీసుకోవడం తదితర ఆలోచనలు సంఘ సంస్కర్త అయిన బొగ్గు శ్రీనుకు ఉండడం ఆయన నిస్వార్థ సేవకు గుర్తుగా చెప్పుకోవచ్చునని అన్నారు. నేటి యువతరం వీరిని ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుకు దూసుకుపోవాలని యువతకు పిలుపునిచ్చారు.

అనంతరం ఎన్టీఆర్ ట్రస్ట్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబబిరంలో సుమారు 269 మంది యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నగర జాయింట్ కమిషనర్ నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంకన్నా మిన్న అని యువతకు పిలుపునిచ్చారు. చాలా సందర్భాలలో బొగ్గు శ్రీను నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాల ద్వారా ఎంతో మంది ప్రాణాలు కాపాడడం ఎంతైనా అభినందనీయమన్నారు.

ఈ కార్యక్రమంలో ఏపీ డీజీపీ లీగల్ అడ్వైజర్ నాగరఘు, పలువురు మాజీ ఎమ్మెల్యేలు తైనాల విజయకుమార్, చింతలపూడి వెంకటరామయ్య, దివంగత నేత, మాజీ ఎమ్మెల్యే సరిపల్లి రంగరాజు సతీమణి విమలాదేవి, ఆయన కుమార్తె ఉమామహేశ్వరితోపాటు మాజీ కార్పొరేటర్లు జియ్యాన శ్రీధర్, కొల్లాబత్తుల వెంగళరావు, ఆర్‌ఆర్ గ్రాండ్ మేనేజింగ్ డైరెక్టర్, 37వ వార్డు వైకాపా అధ్యక్షుడు బొడ్డేటి నాగేశ్వరరావు (నాగు), అనూరాధ దంపతులు, నార్త్ ఏసీపీ లంక అర్జున్, కంచరపాలెం సీఐ చంద్రశేఖర మూర్తి, శ్రీకాకుళం నగర సిఐ రఘువీర్ విష్ణు, ఎస్ఐలు, ప్రముఖ సినీ ఫైట్ మాస్టర్ షేక్ శ్రీను మరియు బొగ్గు శ్రీను మిత్రమండలి సభ్యులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.






















# గీతం నర్సింగ్ ప్రవేశాలకు అనూహ్య స్పందన



విశాఖపట్నం: గీతం విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ నర్సింగ్ ద్వారా నిర్వహిస్తున్న బిఎస్సీ నర్సింగ్ కోర్సులో 2017-18 సంవత్సరానికి ప్రవేశాలకు అనూహ్య స్పందన లభించింది. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ కి అనుబంధంగా గల గీతం స్కూల్ ఆఫ్ నర్సింగ్ లో ప్రవేశం పొందడానికి సోమవారం నిర్వహించిన ప్రవేశ పరీక్షకు వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున బాలికలు హాజరయ్యారు. కేవలం బాలికలకు మాత్రమే ప్రత్యేకించి నర్సింగ్ ప్రవేశాలు కల్పిస్తుండటం జాతీయ స్థాయిలో విద్యార్థులను ఆకర్షించిందని స్కూల్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.కనకలక్ష్మీ తెలిపారు. గీతం నర్సింగ్ అడ్మిషన్ టెస్ట్ - 2017 పేరిట 100 మార్కులకు బయాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్‌లలో మల్టిపుల్ ఛాయిస్ విధానంలో పరీక్ష నిర్వహించామన్నారు. విశాఖపట్నం, హైదరాబాద్ గీతం ప్రాంగణాలలో ఈ ప్రవేశ పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ నెల 31వ తేది లోగా ఫలితాలు ప్రకటిస్తామని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షలో మొదటి 10 ర్యాంకర్లకు ఉచిత విద్య అందిస్తామని తరువాత 11 నుంచి 20 ర్యాంకు వరకు గల విద్యార్థులకు 50 శాతం ఫీజులో రాయితీ ఉంటుందన్నారు. సెప్టెంబర్ 7, 8 తేదీలలో కౌన్సెలింగ్ ఉంటుందని తెలిపారు.

# డయల్ యువర్ కమిషనర్‌కు 18 ఫిర్యాదులు



విశాఖపట్నం: జి.వి.యం.సి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ (నెంబరు 1800-4250-0009) కార్యక్రమానికి 18 ఫిర్యాదులు అందాయి. అదనపు కమిషనర్ (ఫైనాన్స్) ఎస్ ఎస్ వర్మ డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి హాజరై పలువురి నుండి వచ్చిన ఫోన్ కాల్స్‌కు సమాధానం చెప్పారు. ఇందులో ఒకటవ జోన్‌కు సంబంధించి రెండు, మూడవ జోన్‌కు సంబంధించి ఆరు, నాలుగవ జోన్‌కు సంబంధించి ఒకటి, ఐదవ జోన్‌కు సంబంధించి నాలుగు,ఆరవ జోన్‌కు సంబంధించి మూడు, అనకాపల్లి జోన్‌కు సంబంధించి ఒకటి, అసిస్టెంట్ ఇంజనీరు (ఐటి) విభాగంకు సంబంధించి ఒకటి ఫిర్యాదులు అందాయి. సంబంధిత అధికారులు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి మూడురోజులులోగా నివేదిక సమర్పించాలని కోరారు.

## గోవా ఉపఎన్నికలో

# పారికర్ విజయం



పనాజీ: గోవాలోని పనాజీ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మనోహర్ పారికర్ విజయం సాధించారు. సోమవారం జరిగిన ఓట్ల లెక్కింపులో పారికర్ సమీప కాంగ్రెస్ అభ్యర్థి గిరీశ్ రయ చోదంకర్‌పై 4803 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మరో నియోజకవర్గం వాల్పోయిలో భాజపా అభ్యర్థి విశ్వజిత్ రానే ఆధిక్యంలో ఉన్నారు.

ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన గోవా అసెంబ్లీ ఎన్నికల్లో 13 స్థానాల్లో గెలుపొందిన భాజపా.. చిన్న పార్టీల మద్దతుతో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. దీంతో కేంద్ర రక్షణ మంత్రిగా ఉన్న మనోహర్ పారికర్.. ఆ పదవికి రాజీనామా చేసి గోవా సీఎంగా బాధ్యతలు చేపట్టారు.

ఆగస్టు 23న దేశవ్యాప్తంగా నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు జరిగాయి. గోవాలోని పనాజీ, వాల్పోయి, దిల్లీలోని బావన, ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాలలో ఈ ఎన్నికలు జరిగాయి. నేడు ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. బావన నియోజకవర్గంలో కాంగ్రెస్ ఆధిక్యంలో ఉండగా.. నంద్యాలలో తెలుగుదేశం పార్టీ ముందంజలో ఉంది.

## *బిహార్‌లో 482కి చేరిన మృతులసంఖ్య*

పట్నా: బిహార్, ఉత్తరప్రదేశ్‌లలో వరద బీభత్సం కొనసాగుతోంది. బిహార్‌లో గడిచిన 24 గంటల్లో 42 మంది ప్రాణాలు కోల్పోగా.. మృతుల సంఖ్య 482కి చేరింది. 19 జిల్లాల పరిధిలోని 1.72కోట్ల మంది ఇంకా వరద ముంపులోనే ఉన్నట్లు అధికారులు తెలిపారు. జాతీయ విపత్తు నివారణ సంస్థకు చెందిన 28 బృందాలు, 630 మంది సైనికులు వివిధ బృందాలుగా విడిపోయి పునరావాస, సహాయక చర్యలు చేపడుతున్నారు. బిహార్‌లోని పలు ప్రాంతాల్లో ఈ రోజు కూడా భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ హెచ్చరికలతో అధికారులు అప్రమత్తమయ్యారు. అటు ఉత్తరప్రదేశ్‌లోని అనేక ప్రాంతాలు నీటిముంపులోనే ఉన్నా.. వరద ప్రవాహం క్రమంగా తగ్గుముఖం పట్టింది. యూపీలో గత 24 గంటల్లో ఐదుగురు మృతి చెందగా.. మొత్తం మృతుల సంఖ్య 101కి చేరింది. యూపీలోని 2వేల గ్రామాల్లో వరద ప్రభావం తగ్గగా 3వేలకు పైగా గ్రామాలు ఇంకా ముంపులోనే ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

## ఒంటికాలితోనైనా

# పాకిస్థాన్‌పై ఆడుతా !



న్యూఢిల్లీ : 2019 వరల్డ్ కప్‌లో ఆడబోయే భారత జట్టులో మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీకి స్థానముంటుందా? ఉండదా? అన్న చర్చ ఇప్పుడు కొనసాగుతోంది. ధోనీకి చోటుపై సెలెక్టర్లు ఇప్పుడే ఏమీ చెప్పకపోయినా.. అతను ఉండీ తీరాల్సిందేనని వీరేంద్ర సెహ్వాగ్ వంటి సీనియర్ క్రికెటర్లు అభిప్రాయపడుతున్నారు. ఈ చర్చ నేపథ్యంలోనే ధోనీ ఇటీవల శ్రీలంకతో ఆడిన రెండు, మూడో వన్డేలలో రాణించి విమర్శకుల నోటికి తాళం వేశాడు. క్లిష్ట సమయాల్లో జట్టును విజయతీరాలకు (మ్యాచ్ ఫినిషింగ్) చేర్చే బాధ్యతను తీసుకోవడంలో తనకు తానే సాటని మరోసారి నిరూపించుకున్నాడు. ఈ నేపథ్యంలో ఇటీవల మీడియాతో మాట్లాడిన భారత క్రికెట్ జట్టు చీఫ్ సెలెక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్ ధోనీ గురించి ఆసక్తికర విషయాలు తెలిపారు. గత ఆసియా కప్‌లో పాకిస్థాన్‌తో మ్యాచ్ సందర్భంగా ధోనీ గాయపడ్డప్పటి సందర్భాన్ని ఆయన వివరించారు. 'అర్ధరాత్రి జిమ్‌లో కసరత్తులు చేస్తున్న సమయంలో ధోనీ వెయిట్ ఎత్తబోతుండగా.. వెన్నులో పట్టుకున్నట్టు అయింది. దీంతో అతను బరువు వదిలేశాడు. అదృష్టంకొద్దీ ఆ బరువు అతనిపై పడలేదు. కానీ, అతను నడవలేకపోయాడు. దాదాపు పాకుతూ అల్లారం బెల్ మోగించాడు. వైద్య సిబ్బంది వెంటనే వచ్చి అతనికి ప్రథమ చికిత్స అందించి.. స్ట్రేచర్‌పై తీసుకెళ్లారు. అప్పట్లో సెలెక్టర్‌గా ఉన్న నేను ఢాకాకు చేరుకోగానే ధోనీకి ఏమైంది అన్న ప్రశ్న విలేకరుల నుంచి ఎదురైంది. నా వద్ద సమాధానం లేదు. పాకిస్థాన్‌కు మ్యాచ్ ఎంతో కీలకమైనది. ఏమైందో తెలుసుకోవడానికి నేను ధోనీ గదికి వెళ్లాను. 'ఆందోళన చెందకండి ఎమ్మెస్కే భాయ్' అంటూ ధోనీ చెప్పాడు.

నేను ఎన్నిసార్లు అడిగినా అదే చెప్పాడు. కానీ చాలా కీలకమైన మ్యాచ్ కావడంతో మాపై ఒత్తిడి పెరుగుతూ వచ్చింది. ఆ తెల్లారి నేను ధోనీ గదికి వెళ్లాను. అప్పుడు కూడా ఆందోళనేమీ వద్దని ధోనీ చెప్పాడు. (ఒక సెలెక్టర్‌గా) ధోనీ మాటలను నేను తేలిగ్గా తీసుకోలేకపోయాను. వెంటనే అప్పటి చీఫ్ సెలెక్టర్ సందీప్ పాటిల్‌కు ఫోన్ చేసి మాట్లాడాను. ధోనీ స్థానంలో ఆడేందుకు వెంటనే పార్థీవ్ పటేల్‌ను సాయంత్రంకల్లా ఢాకా పంపారు. అతను జట్టుతో చేరాడు. ఆ రాత్రి 11 గంటల సమయంలో నేను ధోనీ గదికి వెళ్లాను. అతను అక్కడ లేడు. స్విమ్మింగ్‌పూల్ సమీపంలో నడిచేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాడు. దాదాపు పాకుతున్నట్టు అతని పరిస్థితి ఉంది. తను నడిచేందుకు ప్రయత్నిస్తున్నట్టు చెప్పాడు.

# ఐపీఎల్‌పై ఆదేశాలిచ్చేందుకు సుప్రీం నో!

దిల్లీ: ఇండియన్ ప్రీమియర్ లీగ్ మీడియా హక్కుల్ని ఈ-వేలం వేసేలా ఆదేశాలిచ్చేందుకు సుప్రీం కోర్టు నిరాకరించింది. భాజపా నేత సుబ్రమణ్య స్వామి వేసిన వ్యాజ్యాన్ని చీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రా, న్యాయమూర్తులు ఏఎం ఖన్విల్కర్, డీవై చంద్రచూడ్‌తో కూడిన ధర్మాసనం పరిగణనలోకి తీసుకోలేదు. రూ.30,000 కోట్ల విలువైన ఐపీఎల్ మీడియా హక్కుల్ని అత్యంత పారదర్శక విధానమైన ఈ-వేలం ద్వారా నిర్వహించాలని స్వామి వ్యాజ్యం వేసిన సంగతి తెలిసిందే. బీసీసీఐ పాలకుల కమిటీ తరఫున సీనియర్ న్యాయవాది పరాగ్ త్రిపాఠి వాదించారు. మీడియా హక్కుల కోసం పోటీదారులు సీల్డ్ కవర్‌లో బిడ్లు దాఖలు చేస్తారని ఆయన ధర్మాసనానికి వివరించారు. హక్కులు ఎవరికి కట్టబెట్టాలో నిర్ణయించేందుకు ఇంతకన్నా మంచి ప్రత్యామ్నాయం ఉండదన్నారు. ఐతే బీసీసీఐ పాలక వర్గంలో వార్తా ఛానల్ వ్యక్తి ఉన్నారని ఇది పరస్పర ప్రయోజనం కిందకు వస్తుం దని స్వామి అన్నారు. ఈ అంశంపై తాను మధ్యంతర వ్యాజ్యం దాఖలు చేయాలనుకుంటున్నట్టు తెలిపారు.

# బ్రిటన్ రోడ్డు ప్రమాదంలో 8 మంది భారతీయులు మృతి



బ్రిటన్‌లో గత 24 ఏళ్లలో ఇంతకుముందెప్పుడూ లేనివిధంగా జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మహిళలు సహా మొత్తం 8 మంది భారతీయులు దుర్మరణంపాలయ్యారు. విప్రో సంస్థలో ఐటీ నిపుణులుగా పనిచేస్తున్న భారతీయులు, వారి కుటుంబసభ్యులు ప్రయాణిస్తున్న మినిబస్సు బకింగ్‌హమ్‌షైర్‌లోని న్యూపోర్ట్ ప్యాగ్నెల్ వద్ద ఎం1 హైవేపై ప్రమాదానికి గురైంది. భారతీయులు ప్రయాణిస్తున్న బస్సు రెండు లారీల మధ్య నుజ్జునుజ్జైంది. విప్రోలో పనిచేస్తోన్న ముగ్గురు ఐటీ నిపుణులు ఈ ప్రమాదంలో మృతి చెందగా మరో ఉద్యోగి ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇదే ప్రమాదంలో మృతిచెందిన బస్సు డ్రైవర్ సిరియక్ జోసెఫ్ సైతం భారత సంతతికి చెందిన వ్యక్తే. కేరళకి చెందిన సిరియక్ జోసెఫ్ గత 15 ఏళ్లుగా నాటింగ్‌హామ్‌లోని షెర్‌వుడ్‌లో డ్రైవర్‌గా స్థిరపడ్డారు. జోసేఫ్‌కి ఇద్దరు పిల్లలున్నారు.

విప్రో యూకే ఆపరేషన్స్, సపోర్ట్ విభాగం అధిపతి రమేష్ ఫిలిప్స్ టైమ్స్ ఆఫ్ ఇండియాతో మాట్లాడుతూ.. తమ తోటి ఉద్యోగులైన కార్తికేయన్ రామసుబ్రహ్మణ్యన్ పుగలూరు, రిషి రాజీవ్ కుమార్, వివేక్ భాస్కరన్‌లు ఈ ప్రమాదంలో దుర్మరణం పాలవడం తమని తీవ్ర విచారానికి గురిచేసిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఇదే ప్రమాదంలో గాయపడిన మరో సహోద్యోగి మనో రంజన్ పన్నీర్ సెల్వం త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాం. మృతుల కుటుంబీకులకి తమ ప్రగాఢ సంతాపం ప్రకటించిన రమేష్ ఫిలిప్స్ వారికి అండగా నిలుస్తాం అని అన్నారు.

హాలీడే ట్రిప్‌లో భాగంగా ఇంగ్లాండ్‌లో వున్న తమ కుటుంబీకులని కలిసేందుకు వెళ్లిన భారతీయులు ఈ ప్రమాదంలో మృతిచెందారు. బాధితులు, వారి కుటుంబాలకి అవసరమైన అన్ని సహాయక చర్యలు చేపట్టామని లండన్‌లోని ఇండియన్ హై కమిషనర్ తెలిపారు. ఈ ప్రమాదానికి కారణమైన ఇద్దరు ట్రక్కు డ్రైవర్లని పోలీసులు అరెస్ట్ చేశారు. వారిలో ఒకరు మోతాదుకు మించి మద్యం తాగి వాహనం నడిపి నట్టుగా పోలీసులు అనుమానిస్తున్నారు.

ప్రమాదానికి కారణమైన ఫెడెక్స్ వాహనం, ఏఐఎం లాజిస్టిక్స్ వాహనం పూర్తిగా దెబ్బతిన్న తీరు చూస్తే ప్రమాదం తీవ్రత ఏ స్థాయిలో వుంది ఇట్టే అర్థమవుతుంది. ఈ ఘటనపై స్పందించిన ఏఐఎం లాజిస్టిక్స్ డైరెక్టర్ ఇస్మాయిల్ ఎల్మగ్దూబ్.. ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకి ప్రగాఢ సంతాపం ప్రకటించారు.


# బిహార్‌లో 482కి చేరిన మృతులసంఖ్య

పట్నా: బిహార్, ఉత్తరప్రదేశ్‌లలో వరద బీభత్సం కొనసాగుతోంది. బిహార్‌లో గడిచిన 24 గంటల్లో 42 మంది ప్రాణాలు కోల్పోగా.. మృతుల సంఖ్య 482కి చేరింది. 19 జిల్లాల పరిధిలోని 1.72కోట్ల మంది ఇంకా వరద ముంపులోనే ఉన్నట్లు అధికారులు తెలిపారు. జాతీయ విపత్తు నివారణ సంస్థకు చెందిన 28 బృందాలు, 630 మంది సైనికులు వివిధ బృందాలుగా విడిపోయి పునరావాస, సహాయక చర్యలు చేపడుతున్నారు. బిహార్‌లోని పలు ప్రాంతాల్లో ఈ రోజు కూడా భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ హెచ్చరికలతో అధికారులు అప్రమత్తమయ్యారు.

అటు ఉత్తరప్రదేశ్‌లోని అనేక ప్రాంతాలు నీటిముంపులోనే ఉన్నా.. వరద ప్రవాహం క్రమంగా తగ్గుముఖం పట్టింది.

యూపీలో గత 24 గంటల్లో ఐదుగురు మృతి చెందగా.. మొత్తం మృతుల సంఖ్య 101కి చేరింది.

యూపీలోని 2వేల గ్రామాల్లో వరద ప్రభావం తగ్గగా 3వేలకు పైగా గ్రామాలు ఇంకా ముంపులోనే ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.







# విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

## విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగుల వేడికోలు



విశాఖపట్నం: రాష్ట్రంలో విద్యుత్ శాఖలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఏపీ విద్యుత్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ ఐక్య కార్యాచరణ కమిటీ రాష్ట్ర చైర్మన్ కాశీ మధు బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో సభను ఏర్పాటు చేసి అనంతరం మద్దిలపాలెం నుంచి గురుద్వార వరకు ర్యాలీగా వెళ్లి అధికారులకు వినతిపత్రం సమర్పించారు. తమకిస్తున్న తక్కువ వేతనాలను సవరించి, ఉద్యోగ భద్రత కల్పించాలని, తమ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు పోలాకి శ్రీనివాసరావు, రాజేశ్వరరావు, పడాల రమణ, జె. కృష్ణమూర్తి, డి. చంద్రశేఖర్, ఎన్. చంద్రశేఖర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘన వ్యర్థాల సమర్థ నిర్వహణలో స్వచ్ఛ అంబాసిడర్లు భాగస్వామ్యులు కావాలి

విశాఖపట్నం: ఘన వ్యర్థాల సమర్థ నిర్వహణలో స్వచ్ఛ అంబాసిడర్లు భాగస్వామ్యులు కావాలని జి.వి.ఎం.సి. కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. రెండవ జోన్ 12వ వార్డులో ఘన వ్యర్థాల నిర్వహణపై స్వచ్ఛ అంబాసిడర్లతో సమావేశమై ఇంటికి ప్రచార కార్యక్రమం సోమవారం నిర్వహించారు. స్వచ్ఛ భారత్ మిషన్ నిర్దేశించిన 2018 స్వచ్ఛ సర్వేక్షణ్ నిబం ధనలను, విధులను స్వచ్ఛ అంబాసిడర్స్ పాటించి ప్రజలను చైతన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు. అందరి సహకారంతో 2017లో విశాఖ నగరం మూడవ స్థానం పొందితే సరైన కార్యాచరణ అనుసరించి స్వచ్ఛ విశాఖ కార్యక్రమాలను అమలు చేయడం ద్వారా మరింత మెరుగైన ర్యాంక్, ప్రథమ స్థానం పొందడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. స్వచ్ఛ అంబాసిడర్లు 2018 స్వచ్ఛ సర్వేక్షణ్ నిబంధనలు అమలు చేయడం ద్వారా, స్వచ్ఛ విశాఖ కార్యక్రమంలో భాగస్వామ్యులు కావడం ద్వారా మరింత మెరుగైన విశాఖ - పరిశుభ్ర విశాఖ - ఆరోగ్య విశాఖకు దోహదపడుతుందని అభిలషించారు.

ప్రజలు వారి ఇంటి వద్దనే తడి - పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి అందజేయాలని కోరారు. అక్కయ్యపాలెంలోని ఇంటింటికి, ఆశ్రిత అపార్టుమెంట్స్, గజానన రెసిడెన్సీ, ఖాదర్ మ్యాన్‌సన్ తదితర అపార్టుమెంట్స్‌ను సందర్శించి, అపార్టుమెంట్ వాసులతో కలిసి మాట్లాడి కరపత్రాలను పంచారు.

స్వచ్ఛ భారత్ అంబాసిడర్స్ సంఘం కన్వీనర్ ప్రొఫెసర్ బాలమోహన్‌దాస్ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ మిషన్ నిర్దేశించిన విధులను నిర్వర్తించడం ద్వారా స్వచ్ఛ విశాఖను ప్రథమస్థానంలో నిలుపుతామని పేర్కొన్నారు. స్వచ్ఛ భారత్ అంబాసిడర్స్ షిరీన్ రెహమాన్, ఉదయ్ షిర్మనీ, ప్రొఫెసర్ జి.ఎస్.ఎన్.రాజు, ఫోనిక్స్ ప్రతినిధి మురళీకృష్ణ, జీజాపల్స్‌రాజ్, ఆనంద్ సింగ్, ప్రథమ ఆసుపత్రి ఎం.డి. డా॥ విశ్వేశ్వరరావు తదితరులు తడి చెత్త, పొడి చెత్త విభజన, సేకరణను పరిశీలించి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి మొదటి, మూడవ శనివారం ఎం.వి.పి. సెక్టార్-1లోని పార్కులో స్వచ్ఛ అంబాసిడర్స్ కలిసి, స్వచ్ఛ విశాఖ కార్యక్రమాల నిర్వహణపై చర్చిస్తారని పేర్కొన్నారు.

కార్యక్రమంలో సి.ఎం.ఓ.హెచ్. డా॥ ఎ.హేమంత్, యుసిడి పిడి శ్రీనివాసన్, జోనల్ కమిషనర్ పి.నల్లనయ్య, ఇఇ వెంకటి, ఎ.ఎం.ఓ.హెచ్. డా॥ లక్ష్మితులసి, ఎసిపి వెంకటేశ్వరరావు, ఎపిడి బేగం, శానిటరీ సూపర్‌వైజర్ అప్పారావు, జోనల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com